

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 47 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం - 01 - ఆగస్టు - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## సీఎం చంద్రబాబుతో కలిసి సింగపూర్‌లో పర్యటించిన మంత్రి లోకేశ్



పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని నింపడంలో విజయవంతమైన మంత్రి

ఆంధ్రప్రదేశ్ అనుకూలతలను తెలియజేయడంలో సఫలం

అమరావతి :రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా సీఎం చంద్రబాబుతో కలిసి రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చేసిన సింగపూర్ పర్యటన విజయవంతమైంది. నాలుగురోజుల పర్యటన ముగించుకొని గురువారం ఉదయం రాష్ట్రానికి బయలుదేరిన మంత్రి లోకేశ్‌కు అక్కడి తెలుగు ప్రవాస భారతీయులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. మిగతా..2లో

## జగన్ పర్యటనలో తొక్కిసలాట
# కానిస్టేబుల్ కు గాయాలు

- నెల్లూరు జైలులో కాకాణి గోవర్ధన్‌రెడ్డితో జగన్ ములాఖత్
- జగన్ పర్యటన సందర్భంగా హల్?చల్ చేసిన ఆ పార్టీ శ్రేణులు
- తొక్కిసలాటలో కానిస్టేబుల్ మాలకొండయ్యకు గాయాలు



అమరావతి: వైఎస్సార్సీపీ అధినేత జగన్ నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు హల్?చల్ చేశారు. పోలీసుల ఆంక్షలు ఉల్లంఘించారు. హెలికాప్టర్‌లో నెల్లూరుకు చేరుకున్న జగన్ నేరుగా సెంట్రల్ జైలు వద్దకు వెళ్లి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో ములాఖత్ అయ్యారు. జైల్లోకి ముగ్గురుకి మాత్రమే పోలీసులు అనుమతి ఇచ్చారు. కాకాణితో ములాఖత్ ముగిసిన తరువాత నెల్లూరు నగరంలోని

# అమరావతి బ్యూటిఫికేషన్‌పై సీఎం ఫోకస్..
# అధికారులకు కీలక ఆదేశాలు

- ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం మరింత ఫోకస్ పెట్టింది.
- విశాఖలో జరిగే సమ్మిట్‌లో పాల్గొనాలని సింగపూర్ ప్రతినిధులకు విజ్ఞప్తి
- గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతులు ఉండేలా చూడాలని స్పష్టం చేశారు.




అమరావతి : ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం మరింత ఫోకస్ పెట్టింది. ఇప్పటికే పెట్టుబడులు కోసం విదేశాల్లో పర్యటించిన సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి రావాలని పలు కంపెనీలను ఆహ్వానించారు. ఇటీవల సింగపూర్ కు వెళ్లిన ఆయన అక్కడి జరిగిన అభివృద్ధిని పరిశీలించారు. ఈ మేరకు తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని అక్కడి ప్రతినిధులను కోరారు. విశాఖలో జరిగే సమ్మిట్‌లో పాల్గొనాలని సింగపూర్ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. సింగపూర్ పర్యటన అనంతరం రాష్ట్రానికి వచ్చిన సీఎం చంద్రబాబు.. తాజాగా పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారధితో సమీక్ష నిర్వహించారు.

తెలిసే తప్పులు చేశాం.. పోలీసుల విచారణలో డా.నమ్రత సంచలన విషయాలు మిగతా..2లో

# ట్రంప్ వ్యాఖ్యల్ని సమర్థించిన రాహుల్..!

- దేశంలో రాజకీయ దుమారం రేగుతోంది. ట్రంప్ వ్యాఖ్యలతో కేంద్రం ఇరుకునపడింది.
- రెండు దేశాలూ మరింత దిగజారడం ఖాయమంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కేంద్రానికి మరింత షాకిచ్చాయి.
- పార్లమెంట్లో ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై చర్చ కోరిన రాహుల్..



భారత్ ను ఉద్దేశించి డెడ్ ఎకానమీ అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై దేశంలో రాజకీయ దుమారం రేగుతోంది. ట్రంప్ వ్యాఖ్యలతో కేంద్రం ఇరుకునపడింది. ఓవైపు భారతీయ వస్తువులపై 25 శాతం పన్నులు విధించడంతో పాటు అదనంగా జరిమానాలు కూడా విధిస్తున్నట్లు చేసిన ప్రకటనతో కేంద్రానికి షాక్ తగిలింది. అనంతరం రష్యా ఆయుధాలు, చమురు కొంటున్న భారత్ ను ఉద్దేశించి ఈ రెండు దేశాలవి చచ్చిన ఆర్థిక వ్యవస్థలని, తన తాజా నిర్ణయంతో ఈ రెండు దేశాలూ మరింత దిగజారడం ఖాయమంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కేంద్రానికి మరింత షాకిచ్చాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలపై మిగతా..2లో

## భారత ప్రయోజనాలు కాపాడేందుకు
# అన్ని చర్యలు తీసుకుంటాం
## ట్రంప్ సుంకాలపై కేంద్రం వివరణ

- అమెరికా సుంకాలపై కేంద్రమంత్రి పీయూష్ గోయల్ వివరణ
- "భారత్?లోని నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులైన శ్రామిక శక్తి దేశ ఆవిష్కరణ, పోటీతత్వాన్ని నడిపిస్తోంది.



ఢిల్లీ : భారత్? తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. అమెరికా సుంకాలు విధించడంపై పార్లమెంట్‌లో వివరణ ఇస్తూ, ఆ దేశం విధించిన సుంకాల పర్యవసానాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. అమెరికాతో చర్చలు కొనసాగుతున్నాయని, భారత్ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తుందని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలు, చిన్న పరిశ్రమ, రైతులు, వ్యాపారుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు

## జగన్ నెల్లూరు పర్యటనపై హోంమంత్రి అనిత స్పందన

నెల్లూరు వచ్చిన జగన్

పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారని అనిత ఆగ్రహం

బంగారుపాళ్యం వీడియోలను నెల్లూరు

పర్యటన వీడియోలుగా చూపిస్తున్నారని ఆరోపణ




వైసీపీ అధినేత జగన్ నెల్లూరు పర్యటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుతం పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారని అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పర్యటనలకు తాము అభ్యంతరం చెప్పబోమని, అయితే వైసీపీ సరైన సమాచారం ఇవ్వడం లేదని ఆమె ఆరోపించారు. తగిన సమాచారం అందిస్తే, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె స్పష్టం చేశారు. మిగతా..2లో

## తేరుకోకముందే మరోసారి భారీ భూకంపం

భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 6.5గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది.

8.7 తీవ్రతతో కూడిన శక్తివంతమైన భూకంపం సంభవించింది.



రష్యాలో మరోసారి భారీ భూకంపం సంభవించింది. కురిల్ ఐలాండ్‌లో గురువారం భూమి కంపించింది. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 6.5గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. మిగతా..2లో

## సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం..
# న్యాయమూర్తికి కృతజ్ఞతలు



- చారిత్రాత్మక తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు.
- సుప్రీంకోర్టు నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని కేటీఆర్

హైదరాబాద్ : తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

## విద్యుత్ రంగంలో సంస్కరణలకు
# సీఎం ఆదేశాలు

- కొత్త డిస్కమ్ ఏర్పాటు చేయండి: సీఎం రేవంత్ రెడ్డి
- కొత్తగా ఒక ప్రత్యేక డిస్కమ్ (డిస్ట్రిబ్యూషన్ కంపెనీ)ను ఏర్పాటు చేయాలని
- ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఇతర శాశ్వత ఉచిత విద్యుత్ పథకాలను తీసుకురావాలని సూచించారు.
- సచివాలయం కోసం శాఖతో సమన్వయం చేసుకుని సోలార్ షెడ్లతో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లకు ఆదేశించారు.




హైదరాబాద్ : రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలను సమర్థంగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ రంగాన్ని పునఃవ్యవస్థీకరించేందుకు అవసరమైన సంస్కరణలను చేపట్టాలని, ఇందులో భాగంగా కొత్తగా ఒక ప్రత్యేక డిస్కమ్ (డిస్ట్రిబ్యూషన్ కంపెనీ)ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పడే డిస్కమ్ పరిధిలో వ్యవసాయ విద్యుత్, ఉచిత గృహ విద్యుత్ (200 యూనిట్ల వరకు),

## ఆ భూములను తిరిగి స్వాధీనం

- ఆక్రమణకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని, మళ్లీ ఆక్రమణలు జరగకుండా కంచెలు వేయాలని అధికారులకు ఉత్తర్వులు జారీ
- వందల కోట్ల రూపాయల విలువైన నీటిపారుదల భూములపై ఆక్రమణలను సహించబోమని స్పష్టం చేశారు.



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నీటిపారుదల శాఖ భూములపై ఆక్రమణలను తొలగించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఆక్రమణకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని, మళ్లీ ఆక్రమణలు జరగకుండా కంచెలు వేయాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నీటిపారుదల శాఖ, హైడ్రా, రెవెన్యూ, మరియు ఆర్‌ఆర్ శాఖల అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వందల కోట్ల రూపాయల విలువైన నీటిపారుదల భూములపై ఆక్రమణలను సహించబోమని స్పష్టం చేశారు.

### రైతులతో కలిసి వరి నాట్లు వేసిన విద్యార్థులు

ఈ భూములను కంచెలతో రక్షించి, వెంటనే తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. భూముల రక్షణలో ఎదురయ్యే చట్టపరమైన సమస్యలను పరిష్కరించడానికి నీటిపారుదల శాఖ కోసం ప్రత్యేక జీపీని నియమించాలని అడ్వొకేట్ జనరల్‌ను కోరారు. హైదరాబాద్‌లోని వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ మరియు మిగతా..2లో

# ట్రంప్ వ్యాఖ్యల్ని సమర్థించిన రాహుల్..!

స్పందించిన విపక్ష నేత రాహుల్ గాంధీ.. అవి అక్షరాలా నిజమని వ్యాఖ్యానించారు. పార్లమెంట్లో ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై చర్చ కోరిన రాహుల్.. దీనికి కేంద్రం అంగీకరించకపోవడంతో బయటికి వచ్చి ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. ట్రంప్ వ్యాఖ్యలు అక్షరాలా నిజమని, ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తప్ప అందరికీ ఈ విషయం తెలుసని రాహుల్ వ్యాఖ్యానించారు. ట్రంప్ వాస్తవం చెప్పినందుకు తనకు సంతోషంగా ఉందని, బీజేపీ ప్రధాని నరేంద్రమోడీ మిత్రుడు అదానీ కోసం ఆర్థిక వ్యవస్థను నిండా ముంచేసిందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. అయితే రాహుల్ వ్యాఖ్యల్ని సొంత పార్టీ కాంగ్రెస్ ఎంపీలే తప్పుబట్టారు. పార్టీ అసంతృప్త ఎంపీ శశిథరూర్ తో పాటు మరో ఎంపీ రాజీవ్ శుక్లా సైతం భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ చేసిన వ్యాఖ్యల్ని తప్పుబట్టారు. భారత్-అమెరికా చర్చలు సవాలుతో కూడుకున్నవని, మనం అనేక దేశాలతో చర్చలు జరుపుతున్నామని శశిథరూర్ తెలిపారు. అమెరికా మాత్రమే చర్చలు జరపడం లేదన్నారు. ఈయూతో కూడా చర్చలు జరుపుతున్నామన్నారు. బ్రిటన్ తో ఇప్పటికే ఒప్పందం చేసుకున్నామని, ఇతర దేశాలతో కూడా మాట్లాడుతున్నామని గుర్తుచేశారు. అమెరికాలో మనం పోటీ పడలేకపోతే, అమెరికా బయట మన మార్కెట్లను వైవిధ్యపర్చాల్సి రావచ్చన్నారు. అమెరికా డిమాండ్లు అసమంజసంగా ఉంటే మనం వేరే చోటికి వెళ్లాలన్నారు. అదే భారతదేశం యొక్క బలం అన్నారు.

# అమరావతి బ్యూటిఫికేషన్‌పై సీఎం ఫోకస్.. అధికారులకు కీలక ఆదేశాలు

రాజధాని అమరావతి బ్యూటిఫికేషన్ , గ్రీన్ -బ్లూ మాస్టర్ ప్లాన్ పై చంద్రబాబు చర్చించారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఇతర అనుబంధ రోడ్లు, ఎల్పీఎస్ రోడ్లు, బఫర్ జోన్లలో ప్లాంటేషన్, బ్యూటిఫికేషన్, అవెన్యూ ప్లాంటేషన్ పైనా అధికారులతో సీఎం చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఔషధ మొక్కలను నాటడంతో పాటు అమరావతిలో బయోడైవర్సిటీ ఉండేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతులు ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ కూడా సుందరంగా కనిపించేలా శ్రద్ధ పెట్టాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## జగన్ నెల్లూరు పర్యటనపై హెూంమంత్రి అనిత స్పందన

మహిళల గురించి నీచంగా మాట్లాడిన వ్యక్తి ఇంటికి వెళ్లి జగన్ పరామర్శించడం ఏంటని అనిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సాక్షి ఛానెల్‌లో ఫేక్ వీడియోలు ప్రసారం అవుతున్నాయని, బంగారుపాళ్యం పర్యటన వీడియోలను నెల్లూరు పర్యటన వీడియోలుగా చూపిస్తున్నారని అనిత ఎద్దేవా చేశారు. పాత పర్యటనల వీడియోలను కూడా ప్రసారం చేస్తున్నారని, లేనిది ఉన్నట్టు, ఉన్నది లేనట్టు సాక్షిలో చిత్రీకరిస్తున్నారని ఆమె అన్నారు. ఇవాళ జగన్ పర్యటనలో తమ కానిస్టేబుల్‌కు చేయి విరిగిందని అనిత వెల్లడించారు. జగన్ ఏ పర్యటనకు వెళ్లినా ఏదో ఒక అవాంఛనీయ ఘటన జరుగుతుందని ఆమె విమర్శించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెూంమంత్రి హెచ్చరించారు. ప్రజాసేవలో ఉన్న మహిళలపై వైసీపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఆమె మండిపడ్డారు. తన తల్లి, చెల్లి గురించి గతంలో నీచాతినీచంగా మాట్లాడినప్పుడు జగన్ ఎందుకు స్పందించలేదని అనిత ప్రశ్నించారు. తల్లి, చెల్లిపై కోర్టులో విజయం సాధించినందుకు జగన్ సంబరపడుతున్నారని విమర్శించారు. గతంలో వైసీపీ సామాజిక మాధ్యమాల్లో కొందరు వ్యక్తులు జగన్ తల్లి, చెల్లిపై అసభ్యకర పోస్టులు పెట్టినా, జగన్ మౌనంగా ఉన్నారని గుర్తుచేశారు. మహిళలపై వ్యాఖ్యలు చేసిన వారిని పరామర్శించేందుకు ఇప్పుడు నెల్లూరు వచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికి జగన్ వెళ్లడాన్ని అనిత ఈ సందర్భంగా పరోక్షంగా ప్రస్తావించారు. ప్రసన్నకుమార్ రెడ్డి ఇటీవల టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపడం తెలిసిందే.

# సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం.. న్యాయమూర్తికి కృతజ్ఞతలు

సుప్రీంకోర్టు నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ దేశం యొక్క ప్రజాస్వామ్య నిర్మాణం హానికరమైన పద్ధతుల ద్వారా క్షీణించకుండా చూసుకున్నందుకు గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాలను పటిష్టం చేయాలని, ఫిరాయింపులపై ఆటోమేటిక్ రద్దు చేయాలని తన పంచ న్యాయ్‌లో వాదించిన రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. మిస్టర్ గాంధీ, మీ స్వంత ఉపదేశాలకు కట్టుబడి ఉండమని నేను మీకు చెబుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. గౌరవనీయులైన స్పీకర్ పదవిని మీరు, మీ పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి ఉపయోగించుకోరని నేను ఆశిస్తున్నాను. ఈ 10 మంది ఎమ్మెల్యేలు అక్రమంగా కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రతిరోజూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అంగీకరించడానికి పెద్దగా పరిశోధన అవసరం లేదు అని కేటీఆర్ తెలిపారు.

### లీగల్ టీమ్స్, బీఆర్ఎస్ సైనికులకు ధన్యవాదాలు

కష్టకాలంలో మాకు అండగా నిలిచిన లీగల్ టీమ్స్, బీఆర్ఎస్ సైనికులకు ధన్యవాదాలు. నేను అర్థం చేసుకున్నట్లుగా, 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు మాకు మూడు నెలల సమయం ఉంది. పనిలోకి వెళదాం బాయ్స్! అని కేటీఆర్ పిలుపునిచ్చారు. సత్యమేవ జయతే.. జై కేసీఆర్! జై తెలంగాణ! అని కేటీఆర్ నినదించారు.

# తేరుకోకముందే మరోసారి భారీ భూకంపం


కమ్‌చట్కా ద్వీపకల్పంలో భారీ భూకంపం సంభవించగా, అదే ప్రాంతానికి 200 మైళ్ల దూరంలో తాజాగా ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. తాజా భూకంపం కారణంగా ఎలాంటి సునామీ హెచ్చరికలూ జారీ కాలేదు. బుధవారం రష్యాలోని ఫార్ ఈస్టర్న్ కమ్చట్కా ద్వీపకల్పంలో 8.7 తీవ్రతతో కూడిన శక్తివంతమైన భూకంపం సంభవించింది. అమెరికా, జపాన్, సమీపంలోని ఇతర దేశాలకు పసిఫిక్ మహాసముద్ర సునామీ హెచ్చరికలు జారీ చేశారు. యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం, భూకంపం 19.3 కిలోమీటర్ల (12 మైళ్ళు) లోతులో సంభవించిందని, అవాచా బేలోని దాదాపు 165,000 జనాభా కలిగిన తీరప్రాంత నగరం పెట్రోపావ్లోవ్స్క్-కామ్‌చాట్స్కీకి తూర్పు-ఆగ్నేయంగా దాదాపు 125 కిలోమీటర్ల (80 మైళ్ళు) దూరంలో ఉందని నివేదించింది. భూకంపం తరువాత, కమ్చట్కా ప్రాంతంలోని కొన్ని ప్రాంతాల్లో 3 నుండి 4 మీటర్ల ఎత్తులో అలలు ఎగసిపడ్డాయని రష్యా అత్యవసర పరిస్థితుల ప్రాంతీయ మంత్రి తెలిపారు.

# విద్యుత్ రంగంలో సంస్కరణలకు సీఎం ఆదేశాలు

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఇతర శాశ్వత ఉచిత విద్యుత్ పథకాలను తీసుకురావాలని సూచించారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా ఒకే యూనిట్‌గా ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఈ డిస్కమ్ ఏర్పాటుతో ప్రస్తుతం ఉన్న డిస్కమ్‌ల పనితీరు మెరుగవుతుందని, జాతీయ రేటింగ్స్‌లో ముందుకు వస్తామని సీఎం తెలిపారు. ఆర్థిక భద్రత పెంచేందుకు సంస్కరణలు అనివార్యమని పేర్కొన్నారు. విద్యుత్ సంస్థలపై ఉన్న భారీ రుణ భారాన్ని తగ్గించేందుకు తక్కువ వడ్డీ రుణాల ద్వారా రీస్ట్రక్చర్ చేయాలని సూచించారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాల కలెక్టర్లు వీటి కోసం తగిన భవనాలను గుర్తించాలని సూచించారు. ముఖ్యంగా సచివాలయం కోసం శాఖతో సమన్వయం చేసుకుని సోలార్ షెడ్లతో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లకు ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో 'ఇందిర సోలార్ గిరి జల వికాసం' పథకాన్ని విస్తరించాలని, వచ్చే మూడు సంవత్సరాల్లో 2.10 లక్షల మంది ఎస్టీ రైతులకు ప్రయోజనం చేకూర్చేలా 6 లక్షల ఎకరాల్లో సౌర పంపుసెట్లు అందించాలని సీఎం ఆదేశించారు.

# ఆగస్ట్?, సెప్టెంబర్?లో వర్షాలే వర్షాలు - సాధారణం కంటే ఎక్కువే!

**ఆగస్టు సెప్టెంబర్?లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందన్న ఐఎండీ!**



నైరుతి రుతుపవనాల రెండో భాగంలో ఆగస్టు, సెప్టెంబర్? నెలల్లో దేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ- ఐఎండీ గురువారం అంచనా వేసింది. తూర్పు భారతదేశంలోని ఈశాన్య పరిసర ప్రాంతాలు మినహా దేశంలోని అనేక ప్రాంతాలలో ఆగస్టులో సాధారణ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని వెల్లడించింది. సెప్టెంబర్‌లో వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర మీడియాతో తెలిపారు. రుతుపవనాల మొదటి భాగంలో (జూన్?, జూలై) దేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని, కొన్ని రాష్ట్రాలు ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌లో ఆకస్మిక వరదలు సంభవించాయని వెల్లడించారు. నైరుతి రుతుపవనాల రెండో భాగంలో దేశవ్యాప్తంగా సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం (దీర్ఘకాలిక సగటు 422.8 మిమీలో 106 శాతం) ఎక్కువగా ఉంటుందని అంచనా వేశారు. జూన్ 1 నుంచి జూలై 31 వరకు దేశంలో సాధారణం 445.8 మి.మీ. కాగా ఈసారి 474.3 మి.మీ. వర్షపాతం నమోదైందని తెలిపారు. దేశంలో 624 అతి భారీ వర్షపాత సంఘటనలు, 76 అతి భారీ వర్షపాత ఘటనలు నమోదయ్యాయని, ఇలా గత ఐదు సంవత్సరాల్లో అత్యల్ప గణాంకాలుగా చెప్పారు. "ఈశాన్య భారతదేశంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవడం ఇది వరుసగా ఐదో సంవత్సరం. గత 30 సంవత్సరాల్లో ఈశాన్య రాష్ట్రాల్లో వర్షపాతం తగ్గుతున్న ధోరణి గమనిస్తున్నాం" అని ఆయన తెలిపారు. జూన్-సెప్టెంబర్ రుతుపవన కాలంలో దేశంలో దీర్ఘకాలిక సగటు వర్షపాతం 87 శాతం- 106 శాతం వర్షపాతం నమోదు అవుతుందని ఐఎండీ అంచనా వేసింది. 50 సంవత్సరాల సగటులో 96- 104 శాతం మధ్య వర్షపాతాన్ని సాధారణంగా పరిగణిస్తుంది. భారతదేశ వ్యవసాయ రంగంలో రుతుపవనాలు కీలక పాత్ర పోషిస్తాయి, ఇది జనాభాలో దాదాపు 42 శాతం మంది జీవనోపాధికి మద్దతు ఇస్తుంది. జాతీయ కి 18.2 శాతం దోహదం చేస్తుంది. తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగించే జలాశయాలను తిరిగి నింపడానికి కూడా నైరుతి రుతుపవనాలు చాలా కీలకం.

# జగన్ పర్యటనలో తొక్కిసలాట - కానిస్టేబుల్?కు గాయాలు

మొదటి పేజి తరువాయి

మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికి వెళ్లారు. అయితే కార్యకర్తలను పోలీసులు అనుమతించట్లేదని నెల్లూరు ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి బైఠాయించారు. దీంతో పోలీసులు, వైఎస్సార్సీపీ శ్రేణుల మధ్య తోపులాట జరగ్గా, పోలీసులు లాఠీలతో కార్యకర్తలను చెదరగొట్టారు. ప్రసన్న నివాసం వద్ద వైఎస్సార్సీపీ శ్రేణులు పెద్దఎత్తున గుమిగూడటంతో కాస్త ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జగన్ పర్యటనకు పోలీసు ఆంక్షలు ఉన్నా నిబంధనలకు విరుద్ధంగా జన సమీకరణ చేశారు. వేదాయపాలెం, కరెంట్ ఆఫీస్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో భారీగా జనం గుమికూడారు.

### నెల్లూరులో రెచ్చిపోయిన వైఎస్సార్సీపీ శ్రేణులు - ఆంక్షలు ఉల్లంఘించి హల్?చల్

ఎక్కడికక్కడ పోలీసుల తనిఖీలు : ఇప్పటికే పల్నాడు జిల్లా రెంటపాళ్ల, ప్రకాశం జిల్లా పొదిలి, అనంతపురం జిల్లా రాప్తాడు, చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పర్యటనల్లో వైఎస్సార్సీపీ శ్రేణులు ఆంక్షలను ధిక్కరించిన నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. జగన్ పర్యటనకు ఇన్‌ఛార్జి ఎస్పీ దామోదర్ ఆంక్షలతో కూడిన అనుమతినిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హెలిప్యాడ్ వద్ద 10 మంది, జైలు దగ్గర ములాఖత్‌కు ముగ్గురు, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటి దగ్గర 100 మందికి మించి అనుమతించకూడదని స్పష్టం చేశారు. అయినా కార్యాకర్తలను భారీగా తరలించేందుకు వైఎస్సార్సీపీ నేతలు విశ్వప్రయత్నం చేశారు.



ఎక్కడికక్కడ పోలీసులు తనిఖీలు నిర్వహించి కార్యకర్తలను నిలువరించారు. నిబంధనల్ని ఉల్లంఘించే వారిపై చర్యలు చేపట్టారు. జగన్ పర్యటనలో తొక్కిసలాట : నెల్లూరులో మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటనలో తొక్కిసలాట జరిగింది. జగన్ నగరంలోకి ప్రవేశం నుంచే కార్యకర్తలను రెచ్చగొడుతూ వెనకనే రావాలని కాన్వాయ్ నుంచి పిలవడంతో కార్యకర్తలు పరుగులు తీశారు. పోలీసులు వారిస్తున్నా జగన్ మాత్రం రండి రండి అని పిలవడం తోపులాటకు దారి తీసింది. మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న ఇంటికి చేరే రోడ్డుపై బారికేడ్లు లాగి పరుగులు తీయడంతో అనేకమంది కింద పడి పోయారు. పోలీసులను సైతం లాగి పడేశారు. ఈ సందర్భంలో కావలి స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ మాలకొండయ్య పైన వైఎస్సార్సీపీ కార్యకర్తలు పడటంతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. చెయ్యి విరిగిపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరామర్శల పేరిట బలప్రదర్శనలు : జగన్ పరామర్శల పేరిట బలప్రదర్శనలు చేస్తున్నారని హెూం మంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు.

పరామర్శలకు తామెప్పుడూ అభ్యంతరం చెప్పలేదన్నారు. పర్యటనలపై వైఎస్సార్సీపీ సరైన సమాచారం ఇవ్వట్లేదన్నారు. సమాచారం ఇస్తే దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. జగన్ కారు కింద వృద్ధుడు పడితే తొక్కించుకుంటూ వెళ్లారని గుర్తు చేశారు. నేడు మహిళ గురించి నీచంగా మాట్లాడిన వ్యక్తి ఇంటికి వెళ్లి జగన్ పరామర్శిస్తున్నారని మండిపడ్డారు. అధికారం కోల్పోయాక బల ప్రదర్శన : అయితే ఐదేళ్లు సీఎంగా ఉన్నప్పుడు ఏ కార్యక్రమమైనా పరదాల మాటున చక్కబెట్టిన జగన్, అధికారం కోల్పోయాక బల ప్రదర్శనల కోసం అవకాశాలను సృష్టించుకుంటున్నారన్న వాదన వినిపిస్తోంది. పోలీసుల ఆంక్షలను పట్టించుకోకపోవడం, భారీగా జనాన్ని తరలించి ఉనికి చాటుకోవడం ఆయనకు పరిపాటిగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల పర్యటనల్లో అలజడులకు అజ్యం పోసిన జగన్, నేడు నెల్లూరులోనూ అదే విధానాన్ని పునరావృతం చేశారు. మళ్లీ అదే పునరావృతం చేసిన జగన్ : జగన్ పర్యటన అంటేనే అధికారులు, స్థానికులు హడలిపోతున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో పర్యటించిన జగన్ ఆంక్షలను ధిక్కరించారు. నేడు నెల్లూరు పర్యటనలోనూ అదే పునరావృతం చేశారు. జైలుకెళ్లి కాకాణిని కలిసిన జగన్, తర్వాత సుజాతనగర్‌లోని ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. ఈ మార్గంలో రాజరాజేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో 2 రోజులుగా పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు జరుగుతున్నాయి. జగన్‌మోహన్ రెడ్డి పర్యటనకు భారీగా జనాన్ని సమీకరిస్తే ఈ ప్రాంతంలో ఇబ్బందులు తప్పవని భక్తులు ఆందోళన చెందుతున్నారు. పక్కనే ప్రభుత్వ సర్వజనాసుపత్రి ఉంది. నిత్యం రోగులు, అత్యవసర చికిత్స కోసం క్షతగాత్రులు వస్తుంటారు. ట్రాఫిక్ పెరిగితే వారికీ ఇబ్బందులు తప్పవు.

# సీఎం చంద్రబాబుతో కలిసి సింగపూర్‌లో పర్యటించిన మంత్రి లోకేశ్

మొదటి పేజి తరువాయి

గత ప్రభుత్వ హయాంలో సింగపూర్ కంపెనీలకు ఎదురైన చేదు అనుభవాన్ని చెరిపేసి వారిలో నమ్మకాన్ని నింపేందుకు మంత్రి చేసిన ప్రయత్నం సఫలీకృతమైంది. కనీవినీ ఎరుగనిరీతిలో సింగపూర్ ప్రభుత్వ పెద్దలు, పారిశ్రామికవేత్తల నుంచి లభించిన స్పందన ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను ఇనుమడింపజేసింది. నాలుగురోజుల పర్యటనలో సీఎంతో కొన్ని, విడిగా మరికొన్ని కార్యక్రమాల్లో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. పారిశ్రామికవేత్తలతో వన్ టు వన్ చర్చలు 19, జీ టు జీ (గవర్నమెంటు టు గవర్నమెంట్) సమావేశాలు 6, 4 రౌండ్ టేబుల్ సమావేశాలు, 4 సైట్ విజిట్లు, రోడ్ షో/డయాస్పోరా ఈవెంట్స్ 2 కలిపి మొత్తం 35 కార్యక్రమాలకు లోకేశ్ హాజరయ్యారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో సింగపూర్ వెళ్లిన బృందానికి సామాన్య తెలుగు ప్రవాస భారతీయుడి మొదలు... ఆ దేశ అధ్యక్షుడు ధర్మన్ షణ్ముగ రత్నం వరకు అపూర్వ స్వాగతం లభించింది. ఈనెల 27వ తేదీన తొలిరోజు ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యాన నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేశ్ చేసిన ప్రసంగం సింగపూర్



ఎన్ఆర్ఐలలో స్ఫూర్తినింపింది. ఏపీ బ్రాండ్ ను ప్రమోట్ చేయడంలో ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేశ్ ఇచ్చిన పిలుపు వారిలో చైతన్యాన్ని రగిల్చింది. నాలుగు రోజుల పర్యటనలో ఎయిర్ బస్, ఎవర్ వోల్ట్, గూగుల్ క్లౌడ్, మైక్రో సాఫ్ట్, మురాటా ఇంజనీరింగ్, కెరియర్, ఇన్ఫినియన్, ఐవీపీ సెమి, క్యాపిటా ల్యాండ్, ఎబీమ్ కన్సల్టింగ్, డీటీడీఎస్ వంటి గ్లోబల్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి లోకేశ్ ఫలవంతమైన చర్చలు జరిపారు. ఏపీలో పరిశ్రమల స్థాపను నెలకొన్న అనుకూలతలు, అనుసరిస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు, అందజేస్తున్న ప్రోత్సాహకాలు, అమలు చేస్తున్న సులభతర వాణిజ్య విధానాలను వివరిస్తూ మంత్రి జరిపిన చర్చలు పారిశ్రామికవేత్తలను ఆలోచింపజేశాయి. ఏపీలో పరిశ్రమలు స్థాపించడం వల్ల కలిగే ప్రయోజనాలను లోకేశ్ ద్వారా ఆసక్తిగా తెలుసుకున్న పారిశ్రామికవేత్తలు తమ సంస్థల ఉన్నతస్థాయి బృందాలతో చర్చించి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని మాట ఇచ్చారు. ఒకసారి ఎంఓయూపై సంతకం చేశాక అనుమతుల నుంచి కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించే వరకు ఆయా సంస్థల పూర్తి బాధ్యత తమదేనంటూ రెండోరోజు ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరం రోడ్ షోలో మంత్రి ఇచ్చిన భరోసా పరిశ్రమదారులను ఆకర్షించింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమెరికా, దావోస్ పర్యటనల తర్వాత సింగపూర్‌లో మంత్రి లోకేశ్ చేసిన పెట్టుబడుల యాత్ర విజయవంతమై పారిశ్రామికవేత్తల్లో విశ్వాసాన్ని నింపింది.

# ఆ భూములను తిరిగి స్వాధీనం

మొదటి పేజి తరువాయి

టీజీఈఆర్ఎల్ (తెలంగాణ గ్రౌండ్‌వాటర్ అండ్ ఇరిగేషన్ రీసెర్చ్ లాబొరేటరీ) సమీపంలోని గండిపేట, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో 426.30 ఎకరాల భూమిలో 131.31 ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయని మంత్రి తెలిపారు. ఇందులో 81.26 ఎకరాలు ఐటీఐఆర్ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్) పరిధిలోనివి కోర్టు వివాదంలో ఉండగా.. మిగిలిన 50.13 ఎకరాలు నేరుగా ఆక్రమణకు గురయ్యాయన్నారు.

### ప్రారంభమైన జనహిత పాదయాత్ర

ఈ ఆక్రమణలకు సంబంధించి 20 కేసులు జిల్లా కోర్టులో, 2 కేసులు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి వెల్లడించారు. ఈ విలువైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి నీటిపారుదల, హైడ్రా, రెవెన్యూ, మరియు ఆర్%అ%ఆర్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా నీటిపారుదల శాఖ భూములు, భవనాలు, క్వార్టర్స్ యొక్క పూర్తి జాబితాను తయారు చేయాలని కూడా సూచించారు. అక్రమంగా ఆక్రమించిన నీటిపారుదల శాఖ రెసిడెన్షియల్ క్వార్టర్స్‌ను వెంటనే తిరిగి స్వాధీనం చేసుకోవాలని, దీనిపై పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

### జెన్నిఫర్ లార్సన్‌కు మంత్రి శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు

నీటిపారుదల కాలువలు, నీటిపారుదల ప్రాజెక్టుల పక్కన ఉన్న భూములపై సోలార్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసే అవకాశాన్ని అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయం గత కేబినెట్ సమావేశంలో చర్చించబడిందని, ఇలాంటి ప్రాజెక్టుల నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను రాష్ట్రంలోని పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం ఉపయోగించవచ్చని కేబినెట్ అభిప్రాయపడిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్, ఆర్%అ%ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు, ఈఎన్సీ అఫ్జల్



హుస్సేన్, ఈఎన్సీ అడ్మిన్ రమేష్ బాబు, వాలంతరి డైరెక్టర్ జనరల్ అనిత, హైడ్రా ఎస్పీ అశోక్ హాజరయ్యారు.

# భారత ప్రయోజనాలు కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం

మొదటి పేజి తరువాయి

తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రంప్ సుంకాల ప్రకటనలపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోందని వెల్లడించారు. ఎగుమతిదారులు, పరిశ్రమలతో సహా అందరి వాటాదారులతో మంత్రిత్వ శాఖ నిమగ్నమై పరిస్థితిని అంచనా వేసిన తర్వాత అభిప్రాయాన్ని తీసుకుంటుందని పీయూష్ గోయల్ చెప్పారు. "మన సంస్కరణలు, మన రైతులు, లు, వ్యవస్థాపకుల కృషి కారణంగా మనం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుంచి టాప్ 5 ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఎదిగాం. కొన్ని సంవత్సరాలలో మనం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారతామని కూడా విస్తృతంగా అంచనా వేసింది" అని మంత్రి తెలిపారు. నేడు అంతర్జాతీయ సంస్థలు, ఆర్థికవేత్తలు భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రకాశవంతమైన ప్రదేశంగా చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రపంచ వృద్ధిలో భారతదేశం దాదాపు 16 శాతం వాటాను కలిగి ఉందని ఆయన అన్నారు. మేక్ ఇన్ ఇండియా చొరవ ద్వారా గత దశాబ్దంలో, భారతదేశం ప్రపంచ తయారీ కేంద్రంగా ప్రోత్సహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని కేంద్రమంత్రి తెలిపారు. "భారత్?లోని నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులైన శ్రామిక



శక్తి దేశ ఆవిష్కరణ, పోటీతత్వాన్ని నడిపిస్తోంది. గత 11 సంవత్సరాలుగా మా ఎగుమతులు క్రమంగా పెరిగాయి. రక్షణాత్మక ప్రపంచంలో , ఆస్ట్రేలియా దేశాలతో భారత్? పరస్పరం ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంది" అని వెల్లడించారు. తాము ఇతర దేశాలతో కూడా ఇలాంటి వాణిజ్య ఒప్పందాలకు కట్టుబడి ఉన్నామని గోయల్ తెలిపారు. రైతుల సంక్షేమం, భారత వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి, ఆహార భద్రతను నిర్ధరించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

### గోయల్?ది నాన్ స్టేట్మెంట్: కాంగ్రెస్

మరోవైపు, అమెరికా సుంకాల ప్రకటనపై పీయూష్ గోయల్ వ్యాఖ్యలను కాంగ్రెస్ తప్పుపట్టింది. పార్లమెంట్ ఉభయ సభల్లో అధ్యక్షుడు ట్రంప్, అమెరికా సుంకాల అంశంపై పీయూష్ గోయల్ నాన్-స్టేట్మెంట్ చేశారని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ విమర్శించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంలో వైఫల్యం, సుంకాలు విధించడం సహా నిజమైన సమస్యలను ప్రస్తావించలేదని అన్నారు. భారతీయ వ్యాపారుల ఆందోళనలు, మనోభావాలను పరిష్కరించలేదని చెప్పారు.

# కంపు కొడుతున్న ట్రంప్ వ్యాఖ్యలు..

వాషింగ్టన్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్ ప్రసం గంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికన్ టెక్ దిగ్గజాలకు ప్రత్యేకంగా మైక్రోసాఫ్ట్, గూగుల్ కంపెనీలను హెచ్చరించారు. ఇకపై అమెరికన్ కంపెనీలు ఉద్యోగ ఉపాధి కల్పనలో అమెరికన్లకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా చైనా, భారతదేశాలకు చెందిన వారిని నిలువరించాలని కోరుతూ టెక్ దిగ్గజ కంపెనీలను తీవ్రంగా మందలించారు. అదే సమయంలో దేశీయ నియామకం, ఆవిష్కరణలపై తిరిగి అమెరికా టెక్ కంపెనీలు దృష్టి పెట్టాలని కోరారు. అమెరికన్ టెక్ ఉద్యోగాలకు, అలాగే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వడానికి ట్రంప్ తన దూకుడు చర్యలను ప్రకటించారు. అయితే ఇది ఎంతమంది భారతీయులపై ప్రభావం చూపిస్తుందనేది తెలియాల్సి ఉంది. అలాగే ఔట్ సోర్సింగ్‌కు ముగింపు పలకాలని, దేశీయ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధిని పెంచడానికి ప్రభుత్వ ప్రాజెక్టులలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ని నిషేధించాలని కార్యనిర్వాహక ఆదేశాలపై సంతకం చేశారు.

తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లు.. చట్టం ముందు నిలిచేనా..?

ఆ రోజులు ముగిశాయి..

ఇక టెక్ అవుట్ సోర్సింగ్‌ను ట్రంప్ లక్ష్యంగా చేసుకుని టెక్ పరిశ్రమ విదేశీ కార్మికులు, ఉత్పత్తిపై ఆధారపడటాన్ని ట్రంప్ విమర్శించారు, మా అతి పెద్ద టెక్ కంపెనీలు చాలా వరకు చైనాలో ఫ్యాక్టరీలను నిర్మిస్తూ, భారతదేశంలో కార్మికులను నియమించుకుంటూ, ఐర్లాండ్‌లో లాభాలను దాచు కుంటూ అమెరికన్ స్వేచ్ఛ ఆశీర్వాదాలను పొందాయి. ఇవన్నీ ఇక్కడ తమ తోటి పౌరులను, అమెరికన్లను తొల గిస్తున్నాయి. నా పాలనలో, ఆ రోజులు ముగిశాయని బహిరంగంగా టెక్ కంపెనీలను హెచ్చరించారు. ఇది



భారతదేశం నుండి నియామకాలను తగ్గించడానికి, భారతీయ పౌరులకు వీసాలను పరిమితం చేయడానికి సంస్థలను ప్రేరేపించవచ్చు, తద్వారా భారతీయ టెక్ నిపుణుల మార్గాలను పరిమితం చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో భారతదేశం అమెరికాలో దేశీయ ఉత్పత్తిపై ఎక్కువ దృష్టి పెట్టకుండా తన సొంత సామర్థ్యాలను పెంపొందించుకోవడంపై కూడా దృష్టి పెట్టాలి. తన వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని కాపాడుకోవడానికి జాగ్రత్తగా అడుగులు వేయాలి.

ఎంత చదివినా.. కొలువు కరువైతే..?

'విన్నింగ్ ది రేస్' జాతీయ వ్యూహం

అలాగే తన దార్శనికతను బలోపేతం చేయడానికి, ట్రంప్ మూడు కీలక కార్యనిర్వాహక ఆదేశాలపై సంతకం చేశారు. దేశీయ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధిని పెంచడం , డేటా సెంటర్‌లతో సహా ఏఐ మౌలిక సదుపాయాలను వేగ వంతం చేయడానికి, నియంత్రణ అడ్డంకులను తగ్గించడానికి "విన్నింగ్ ది రేస్" అనే జాతీయ వ్యూహాన్ని ప్రకటించారు. ప్రభుత్వ ప్రాజెక్టులలో 'వోక్' ఏఐ ని నిషేధించడం సమాఖ్య నిధులతో నిధులు సమకూర్చే ఏఐ వ్యవస్థలు రాజకీయంగా పక్షపాతంతో ఉండకుండా నిషేధించడం, తటస్థత, ఖచ్చితత్వాన్ని నొక్కి చెప్పడం వంటివి ట్రంప్ పేర్కొన్నారు.

మా సమస్యలను పరిష్కరించండి!

కృత్రిమ మేధస్సు కాదట..

ట్రంప్ ఏఐ ఆధిపత్యాన్ని దేశభక్తికి సంబంధించిన విషయంగా రూపొందించారు, ఏఐ రేసును గెలవడం సిలికాన్ వ్యాలీ అంతకు మించి దేశభక్తి జాతీయ విధేయత కొత్త స్ఫూర్తిని కోరుతుంది అని నొక్కి చెప్పారు. కృత్రిమ మేధస్సు అనే పదాన్ని కూడా ఆయన తోసిపుచ్చారు, గ్లోబల్ టెక్ కార్యకలాపాలపై ట్రంప్ వ్యాఖ్యలు ప్రభావం చూపే అవకాశం ఉంది.

పేదరిక నిర్మూలన అత్యవసరం.. ఎలా?

అన్నింటా అమెరికా ఫస్ట్

ఈ చర్య ట్రంప్ విస్తృత అమెరికా ఫస్ట్ ఎజెండాకు అనుగుణంగా

# సంపాదకీయం

## కట్టని కాళేశ్వరమే బనకచర్ల

జీవధార జగడాలు జటిలమైనవి. నీటి పంపకాలలో పక్షపాతాలు ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించాయి. వేరుపడిన దశాబ్దం అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన గోదావరి%-%బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు (లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్) ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య నదీజలాల ఘర్షణలు పునఃప్రారంభమయ్యే పరిస్థితిని కల్పించింది. రైతులు సమృద్ధ సాగునీటి వసతిని కోరుతున్నారు. వారి ఆరాటం రాజకీయవేత్తలకు మరొక మెగా ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ఆరంభించేందుకు ఆలంబన అయింది. బనకచర్ల ప్రాజెక్టు ఏమిటి? అది ఆంధ్రప్రదేశ్ కాళేశ్వరం! తెలంగాణలో కట్టిన కాళేశ్వరం, ఆంధ్రలో ప్రతిపాదిత బనకచర్ల మధ్య పోలికలు కొట్టొచ్చినట్టు కనిపిస్తాయి. తొమ్మిది దశలవారీగా నీటి పంపింగ్, ఇంచుమించు 400 కిలోమీటర్ల దూరానికి బదలాయింపు, కాలువలు, సొరంగాలు, 150 టీఎంసీలకు పైగా నీటి నిల్వ చేసే భారీ జలాశయాలు. రెండిటి నిర్మాణ వ్యయ అంచనా కూడా సమస్థాయిలో ఉన్నది. కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చే ప్రాజెక్టులివి. భారీ ప్రాజెక్టులు, వాటిని మించిన మహా భారీ ప్రాజెక్టులు నిర్మించడమనే ప్రక్రియ అప్రతిహతంగా సాగిపోతోంది. నిర్మాణ వ్యయాలు పోటా పోటీగా పెరిగిపోతున్నాయి. ఈ పోటీ సుడిలో బనకచర్ల లాంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చిక్కుకున్నాయి. వ్యవస్థాపిత ప్రమాణాలు, ఆర్థిక తర్కాన్ని ఈ ప్రాజెక్టులు పరిగణనలోకి తీసుకోవు. పర్యావరణ వ్యవస్థల పరిరక్షణను పట్టించుకోవు. పుట్టని తరాల వారిపై పడుతున్న భారం గురించి కించిత్ ఆలోచన కూడా ఉండదు. ఈ పరిణామాలు మినహా యింపుగా కాకుండా ఒక సాధారణ ప్రమాణంగా వాటిల్లుతున్నాయి. ప్రాజెక్టు పరిమాణం ఎంత భారీగా ఉంటే అంత మంచిది, నిర్మాణ వ్యయం ఎంత అధికంగా ఉంటే అంత ప్రయోజనకరం. కాళేశ్వరం, బనకచర్ల కథ ఒకటే. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అమెరికాలో సైనిక%-% పారిశ్రామిక వర్గాల కుమ్మక్కుతో ఆయుధోత్పత్తి పరిశ్రమలు విస్తరిల్లినట్టుగా ఇప్పుడు మన దేశంలో రాజకీయ వర్గాలు%-% బిల్డర్లు, ఇంజనీరింగ్ సంస్థల కుమ్మక్కుతో మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్టుల నిర్మాణం పెచ్చరిల్లిపోతోంది. సమస్త వ్యవస్థాపిత ప్రమాణాలు, నియమ నిబంధనలు, నదీ జల పంపకాల ఒప్పందాలు, వ్యయ ప్రయోజన తర్కాన్ని భూస్థాపితం చేసేందుకు ఆంధ్ర, తెలంగాణ, గోదావరి ఎగువ రాష్ట్రాలు, భారత ప్రభుత్వం, కేంద్ర జల సంఘం ఏకీభవిస్తేనే బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం సుసాధ్యమవుతుంది. ఈ ప్రాజెక్టు ఎప్పటికైనా ఒక రూపు తీసుకుంటే, అంతర్ రాష్ట్ర ఒప్పందాలను లక్ష్య పెట్టకుండా తమకు తోచిన రీతిలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టేందుకు అన్ని రాష్ట్రాలనూ పురిగొల్పుతుంది. రాయలసీమ రైతుల ఆదాయాన్ని పెంపొందించేందుకు బనకచర్ల నిర్మించాల్సిన అవసరం లేదు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యి, నీటి సరఫరా మొదలైనా నిర్వహణ వ్యయం పంట దిగుబడుల విలువ కంటే అధికంగా ఉంటుందని చెప్పేందుకు పెద్ద తెలివితేటలు అవసరం లేదు. నీటి సరఫరా వ్యయం ఎకరానికి రూ.50వేలకు మించి ఉంటుందని ఇప్పటికే కొంతమంది లెక్క కట్టారు. బనకచర్ల నిర్మాణ వ్యయాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించినా అది ఆంధ్రా ప్రజలకు పెద్ద భారమవుతుంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన 200 టీఎంసీల నీరు అందుబాటులో లేదుబీ సముద్రానికి తరలిపోయే నీరు ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాతిపదిక కాదుబీ సీడబ్ల్యూసీ ఈ ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితులలోను అనుమతినివ్వబోదుబీ సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టలేదుబీ అనుమతి లేకుండానే నిర్మాణాన్ని ఆరంభించిన పక్షంలో ఎగువ రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుంది. సముద్రం లోకి వృథాగా పోతున్నాయని చెబుతున్న 3000 టీఎంసీల నీటిలో ఎగువ రాష్ట్రాలు వివిధ కారణాల వల్ల ఉపయోగించుకోని జలాలు కూడా ఉన్నాయనేది విస్మరించకూడదు. వరద జలాలు అన్న భావనే లేదు. నదుల్లో ప్రవహించే నీటిని అడ్డుకోవడం, ఉపయోగించుకోవడం కుదరదు. ఈ కారణంగానే సీడబ్ల్యూసీ ఆయా నదుల్లో లభ్యమయ్యే నీటికి సంబంధించి అంచనాలు వేసి, పరీవాహక ప్రాంత రాష్ట్రాలకు కేటాయింపులు జరుపుతోంది. బనకచర్ల ప్రస్తుత అంచనా వ్యయం రూ.80,000 కోట్లు. అంతిమంగా ఇది రూ.1,50,000 కోట్లకు పెరగవచ్చు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ మొత్తాన్ని మరింత అర్థవంతంగా, మరింత ప్రయోజనకరమైన ప్రాజెక్టులకు వినియోగించాలి. తెలంగాణ రాష్ట్రం తప్పకుండా బనకచర్లను వ్యతిరేకిస్తుంది. అయితే అది తమ న్యాయబద్ధమైన వ్యతిరేకతలను సీడబ్ల్యూసీ అధికార పరిధిలో వ్యక్తం చేయాలి. ప్రజల వద్దకు ఈ సమస్యను తీసుకుపోయి భావావేశాలను రెచ్చగొట్టడం మంచిది కాదు. బనకచర్లపై వ్యతిరేకత వ్యక్తం చేసేందుకు వ్యవస్థాపిత ప్రమాణాలు, వేదికలు ఉన్నాయి.

## సకాలంలో ఐసీజే హితవు



విజయం గ్యారెంటీగా దక్కుతుందంటేనే పోరాడాలన్న దృక్పథం ఉంటే ఈ ప్రపంచం ఇంతగా మారేది కాదు. ప్రగతి బాటన పయనించేది కాదు. యుద్ధాల్లో గెలిచేవీ ఉంటాయి, ఓటమికి తలవంచేవీ ఉంటాయి... పోరు మాత్రం ఆగొద్దని పసిఫిక్ మహాసముద్ర మారుమూల ప్రాంతంలో 300 ద్వీప సమూహాలతో కూడిన ఒక చిన్న దేశం ఫిజీలో సంకల్పం చెప్పుకున్న 27 మంది విశ్వ విద్యాలయ విద్యార్థులు రాజేసిన ఉద్యమం అంతర్జాతీయ న్యాయస్థానం(ఐసీజే) ఎన్నదగ్గ తీర్పు నివ్వటానికి దోహదపడింది. వాతావరణ మార్పుల వల్ల కలిగే దుష్ఫలితాల నివారణ బాధ్యత అన్ని దేశాలకూ ఉంటుందనీ, ఈ ధరిత్రిని పరిరక్షించటం సకల దేశాల చట్టబద్ధ కర్తవ్యమనీ ఐసీజే వెలు వరించిన ఈ తీర్పు అందరినీ ఆలోచింపజేస్తోంది. తమ తమ దేశాల న్యాయస్థానాలనే బేఖాతరు చేస్తున్న ఏలికలు తామర తంపరగా పెరిగిన వర్తమానంలో, ఒక అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఏ దేశమైనా పట్టించుకుంటుందని, అమలు చేస్తుందని భావించటం దురాశే కావొచ్చు. ఆ తీర్పు కేవలం సలహా పూర్వకమైనదే. కానీ బాధ్యతా రహితంగా వాతావరణానికి చేటు తెచ్చే నిర్ణయాలు తీసుకుంటూ భూగోళపు మనుగడకే ముప్పు తెస్తున్న దేశాలపై నైతిక ఒత్తిడికి అది దోహద పడుతుంది. వాతావరణ మార్పుల కారణంగా ప్రమాదపుటంచుల్లో జీవనం సాగి స్తున్న ద్వీపకల్ప దేశాల గోడు ప్రపంచమంతా వినటానికీ, పర్యావరణ ఉద్యమకారుల ఆందోళనల వెనకున్న వాస్తవ స్థితిగతుల్ని ప్రజానీకం అర్థం చేసుకోవటానికీ అది తోడ్పడుతుంది. ఈకృషిలో పాలుపంచుకున్న వన్నీ ద్వీపకల్ప దేశాలు. భూతాపోన్నతి హెచ్చితే సముద్ర మట్టాలు పెరిగి ముందుగా మునిగే పసిఫిక్ మహాసముద్ర ప్రాంతానివి. భూగోళాన్ని 2050 కల్లా ఉద్గారాల రహితంగా మార్చాలన్న సంకల్పంతో 2015లో కుదిరిన ప్యారిస్ ఒడంబడికను అమెరికా బేఖాతరు చేస్తోంది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన తొలి ఏలుబడిలో ఒకసారి దీన్నుంచి బయటకొస్తున్నట్టు ప్రకటించగా, అటుతర్వాత వచ్చిన జో బైడెన్ ప్రభుత్వం మళ్లీ చేరింది. రెండోసారి వచ్చాక ట్రంప్ మళ్లీ ఒడంబడిక నుంచి నిష్క్రమించారు. బయటకు పోలేదన్న మాటేగానీ... ఒడంబడికపై సంతకాలు చేసిన ఇతర సంపన్న దేశాలు సైతం దాన్ని నీరుగార్చే విధంగానే ప్రవర్తిస్తున్నాయి. ఒడంబడిక నిర్దేశించిన లక్ష్యాలు ఉన్నతమైనవి. వాటిని చిత్తశుద్ధితో అమలుచేస్తే భూగోళం సురక్షితంగా ఉంటుంది. భూతాపంలో పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్‌కే పరిమితం చేయాలని, 2050%-%100 మధ్య అన్ని దేశాలూ శిలాజ ఇంధనాల ప్రమేయం లేని ఆర్థిక వ్యవస్థల రూపకల్పనకు దోహదపడాలని ఒడంబడిక నిర్దేశిస్తోంది. ఉద్గారాల తగ్గింపు అంశంలో ఏ దేశం కార్యాచరణ ఏ విధంగా ఉన్నదో ప్రతి అయిదేళ్లకూ సమీక్షించాలని సూచించింది. ఆర్థిక స్తోమత అంతగా లేని దేశాలకు సంపన్న రాజ్యాలు చేయూతనివ్వాలని, హరిత ఇంధన సాంకేతికతలను చవగ్గా అందించాలని కూడా కోరింది. ఏం చేయాలో చెప్పిన ప్యారిస్ శిఖరాగ్ర సదస్సు ఎలా చేయాలో చెప్పలేదు. నిర్దిష్టమైన చర్యలకు కట్టుబడి ఉంటామని సంతకాలు చేసిన దేశాలు విఫలమైన పక్షంలో తీసుకోదగిన చర్యలేమిటో ప్రకటించలేదు. అందుకే ఆ ఒడంబడిక అమలు నత్తనడక నడుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఐసీజే తీర్పు ప్రపంచ పౌరులందరిలో ఆలోచన రేకెత్తించి, తమ తమ దేశాల ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావటానికి తోడ్పడుతుంది. ఎవరికీ పట్టని, ఎవరూ పరిగణనలోకి తీసుకోని ఈ సమస్య తీవ్రతను చాటడానికి తొలుత ఫిజీలోని దక్షిణ పసిఫిక్ విశ్వవిద్యాలయ విద్యార్థులు నడుం బిగించారు. ఒక తరగతి గదిలో చర్చగా మొదలైన ఈ అంశం వాతావరణ మార్పులపై పోరాడే పసిఫిక్ ఐలాండ్ స్టూడెంట్స్ ఫైటింగ్ క్లైమేట్ ఛేంజ్ (పీఐఎస్ఎఫ్‌సీసీ) అనే సంస్థ ఆవిర్భావానికి 2019లో అంకురార్పణ చేసింది. ఈ సంస్థ పసి ఫిక్ ద్వీపకల్ప దేశాలను ఒప్పించటంతోపాటు అలాంటి ప్రమాదం పొంచివుండే మరికొన్ని దేశాలు కూడా కలిసివచ్చేలా చేసింది. ద్వీపకల్ప దేశం వనౌతు ఇందుకు చొరవచూపింది. చూస్తుండగానే యూరప్, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు సైతం ఇందులో భాగస్వామ్యం తీసు కున్నాయి. వివిధ దేశాలతో మూడు రౌండ్ల చర్చల తర్వాత ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టే తీర్మా నంపై 105 దేశాలు సంతకం చేశాయి. ఐసీజే అభిప్రాయాన్ని కోరుతూ 2023 మార్చిలో ప్రవేశ పెట్టిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందటం, అది ఐసీజేకు చేరటం జరిగిపోయింది. నిజానికి ఒడంబడిక కుదిరేనాటికి వాతావరణ మార్పుల వల్ల పొంచివున్న ముప్పు గురించిన ప్రత్యక్షానుభవం ఈ స్థాయిలో లేదు. ఈ పదేళ్లలో ధనిక, బీద దేశాల తారతమ్యం లేకుండా అన్నిచోట్లా ప్రకృతి విపత్తులు విరుచుకుపడ్డాయి. లక్షలమంది ప్రాణాలు తీస్తున్నాయి. రుతువులు పూర్తిగా గతి తప్పాయి. ఏదోమూల అతివృష్టి, అనావృష్టి రివాజుగా మారాయి. తీవ్ర వాతావరణ మార్పుల వల్ల అంటురోగాల వ్యాప్తితోపాటు మానసిక వ్యాధులు సైతం పుట్టుకొస్తున్నాయని శాస్త్రవేత్తలు ఇటీవలే నిర్ధారించారు. కానీ సంపన్న దేశాల నిర్లక్ష్యం ఎలావుందో చెప్పుకోవటానికి నిరుడు అజర్‌బైజాన్ రాజధాని బాకూ నగరంలో జరిగిన 'కాప్%-%29' సదస్సే నిదర్శనం. ప్యారిస్ ఒడంబడికతో పడే ఆర్థిక భారాన్ని ఎలా సర్దుబాటు చేయాలన్న అంశంపై జరిగిన ఆ సదస్సుకు దాదాపు సంపన్న దేశాలన్నీ ముఖం చాటేశాయి. ఈ నేపథ్యంలో ఐసీజే వెలువరించిన తాజా తీర్పు ఈ బాపతు దేశాల కళ్లు తెరిపించటానికీ, వాతావరణం మరింత అధ్వాన్నం కాకుండా ఉండటానికీ దోహదపడుతుందని ఆశించాలి.

## తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లు.. చట్టం ముందు నిలిచేనా..?




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 285%ూా%ను సవరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) రిజర్వేష న్లను 42 శాతానికి పెంచాలని నిర్ణయిం చింది. అయితే ఈ ప్రయత్నం రాజకీ యంగా ఆకర్షణీయమైనప్పటికీ, రాజ్యాంగబద్ధమైన పరిమితులు, సుప్రీంకోర్టు తీర్పులు, గత అనుభవాలు దీని చట్టపరమైన బలాన్ని సందేహాస్ప దంగా చేస్తున్నాయి.

### ఎంత చదివినా.. కొలువు కరువైతే..?

ఈ వ్యాసం బీసీ రిజర్వేషన్ల చరిత్ర, రాజ్యాంగ నిబంధనలు, సుప్రీంకోర్టు తీర్పులు, తెలంగాణ జనాభా డేటా, తమిళనాడు మోడల్‌ను పరిశీలిస్తూ, సామాజిక న్యాయం కోసం సాధ్యమైన మార్గాలను సమగ్రంగా విశ్లేషిస్తుంది.

### చారిత్రక నేపథ్యం..

### కంపు కొడుతున్న ట్రంప్ వ్యాఖ్యలు..

భారత రాజ్యాంగం ఆర్టికల్ 38 ప్రకారం, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని సాధించడానికి బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేయాలి. ఆర్టికల్ 15(4), 16(4)లు విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లను కల్పించే అధికారాన్ని రాష్ట్రాలకు ఇస్తాయి. అయితే, బీసీ రిజర్వేషన్ల చట్టపరమైన ప్రయాణం అనేక సవాళ్లను ఎదు ర్కొంది. మొదటగా చంపకం దొరై రాజన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళనాడు (1951), ఈ కేసులో తమిళనాడులో బీసీ రిజర్వేషన్లను సుప్రీంకోర్టు చెల్లవని తేల్చింది. దీనివల్ల ఆర్టికల్ 15(4)ను చేర్చేందుకు మొదటి రాజ్యాంగ సవరణ జరిగింది. ఇక అనంతరామన్ కమిషన్ (1970), బీసీలకు రిజర్వేషన్ల అమలుకు శాస్త్రీయ ఆధారాలను సిఫారసు చేసింది. అలాగే ఇందిరా సహాని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1992) ప్రకారం, రిజర్వేషన్లు 50 శాతం సీలింగ్‌ను మించకూడదని, కులాన్ని బీసీల గుర్తింపుకు ప్రధాన ఆధారంగా పరిగణించ వచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. కృష్ణమూర్తి కేసు (2010) ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లకు 'ట్రిపుల్ టెస్ట్' (సమగ్ర సర్వే, శాస్త్రీయ డేటా, 50% సీలింగ్) నిబంధనను పేర్కొంది. జై శ్రీలక్ష్మణరావు పాటిల్ వర్సెస్ స్టేట్‌ఆఫ్ మహా రాష్ట్ర (2021) ప్రకారం మహారాష్ట్రలో మరాఠాలకు 16 శాతం రిజర్వేషన్ 50% సీలింగ్‌ను మించినందున రద్దు చేయబడింది. మహారాష్ట్ర స్థానికసంస్థల కేసు (2021) 27 శాతం బీసీ రిజర్వేషన్ కూడా సీలింగ్‌ను మించినందున కొట్టివేయబడింది.

### మా సమస్యలను పరిష్కరించండి!

### లేట్టైతే వీరికే ఎక్కువ నష్టం!

ప్రస్తుతం తెలంగాణరాష్ట్రంలో బీసీలకు ఇస్తున్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్, విద్య, ఉద్యోగ రంగాల్లో సముచిత రిజర్వేషన్లను కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఇప్పుడు ఆ పార్టీనే ప్రభుత్వం ఏర్పచగా ఇచ్చిన హమి మేరకు 42 శాతం రిజర్వేషన్‌కు సవరణ ప్రయత్నం జరుగుతోంది, కానీ ఇది చట్టపరమైన సమీక్షలో నిలబడే అవకాశం తక్కువ. ఎందు కంటే రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే పూర్తి చేసినప్పటికీ, డేటా బయట పెట్టలేదు. రాష్ట్రంలో బీసీలు జనాభాలో సగానికి పైగా ఉన్నప్పటికీ, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వారి ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. అయితే, ఈ కుల గణన డేటా బహిర్గతం కాకపోవడం వల్ల, అత్యంత వెనుకబడిన కులాల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులను గుర్తించడం కష్టం. అలాగే తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్, ఎస్సీ (15.45%), ఎస్టీ (9.34%) రిజర్వేషన్లతో కలిపితే 66.79%కు చేరుతుంది, ఇది 50% సీలింగ్‌ను మించుతుంది. డేటా విడుదల చేయకపోవడంతో శాస్త్రీయ ఆధారాలు లేవని ఈ రిజర్వేషన్ చట్టపరమైన సమీక్షలో రద్దయ్యే ప్రమాదం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలు 12,900 గ్రామ పంచాయతీలకు పరిమితం. కానీ ప్రభుత్వం 2026 నాటికి లక్ష ఉద్యోగాల భర్తీ చేస్తామని ప్రకటన చేసింది. ఆ లోపు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకపోతే బీసీలు తీవ్ర నష్టం చవి చూస్తారు. విద్య, ఉద్యోగ రంగాల్లో వేలాది బీసీలు అవకాశాలను కోల్పోతారు.

### పేదరిక నిర్మూలన అత్యవసరం.. ఎలా?

### తమిళనాడు మోడల్ అమలు కావాలంటే..

తమిళనాడు 69 శాతం రిజర్వేషన్‌ను (ఎస్సీ18%, ఎస్టీ1%, బీసీ 50%) అమలు చేస్తోంది, ఇది 50% సీలింగ్‌ను అధిగమించింది. ఈ విజయం వెనుక కారణాలు.. అంబ శంకర్ కమిషన్ (1980). ఆ కమిషన్ నివేదిక ప్రకారం ఎం.జి. రామచంద్రన్ బీసీ రిజర్వేషన్‌ను 31% నుండి 50%కి పెంచారు. అగ్రకులాల నిరసనలు, సుప్రీంకోర్టు పిటిషన్ల తర్వాత, అంబశంకర్ కమిషన్ శాస్త్రీయ డేటాతో రిజర్వే షన్‌ను సమర్థించింది. ఇక జయలలిత చొరవతో ఆ రాష్ట్రంలో రిజర్వేషన్ చట్టాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చారు. దీనివల్ల సుప్రీంకోర్టు సమీక్ష నుండి రక్షణ లభించింది. తెలంగాణలోనూ తమిళనాడు మాదిరిగా 42 శాతం రిజర్వేషన్ అమలు కావాలంటే కుల గణన డేటాను బహిర్గతం చేసి, అత్యంత వెనుకబడిన కులాల స్థితిగతులను శాస్త్రీయంగా నిర్ధారించాలి. అలాగే అంబ శంకర్ కమిషన్ తరహాలో రిజర్వేషన్‌ను సమర్థించే స్వతంత్ర కమిషన్ నివేదికను సిద్ధం చేయాలి. రాజకీయ వ్యూహంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ సమైక్యతను ప్రదర్శించి అఖిలపక్ష సమావేశం బీఆర్ఎస్, బీజేపీతో సహ అన్ని పార్టీల మద్దతును సమీకరించి, ఏకాభిప్రాయం కుదర్చాలి. అన్నీ పార్టీలు కలిసి కేంద్రంపై ఒత్తిడి ఈ రిజర్వేషన్‌ను 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు చొరవ తీసుకోవాలి. బీసీ సమాజం అప్రమత్తంగా ఉండి, రాజ్యాంగ బద్ధమైన ఉద్యమం ద్వారా సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని సాధించాలి.

## రైతన్న కోసం కేసీఆర్ పోరుబాట

**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తెలంగాణకు కాంగ్రెస్ రూపంలో ఒక బ్రేక్ పడింది.**



కేసీఆర్ అద్భుత పాలనపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న క్రమంలో, దేశ రాజకీయాల్లోకి కేసీఆర్ ప్రవేశించి ప్రకంపనలు సృష్టిస్తున్న తరుణంలో%ూ% కాంగ్రెస్, బీజేపీలు రాజకీయ ధర్మాన్ని, సిద్ధాంతాలను వదిలి చీకట్లో ఒప్పందాలు చేసుకొని కేసీఆర్‌ను గద్దెదించేందుకు కలిసి పనిచేశాయి. ప్రజలకు ఇబ్బడి ముబ్బడిగా హామీలను కురిపించి, సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేశాయి. అబద్ధాన్ని పదే పదే చెప్తే నిజమని నమ్ముతారనే సూత్రాన్ని అమలుచేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ ప్రాంతంపై నిర్దిష్టమైన, కనీస అవగాహన లేని వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యారు. రేవంత్ ముఖ్యమంత్రి అయిన నాటినుంచి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో తిరోగమనం మొదలైంది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని జల భాండాగారంగా మార్చేందుకు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును లేకుండా చేసే కుట్ర చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. అసలు ఆయనకు కాళేశ్వరం ప్రాజెక్టుపై కనీస అవగాహన ఉన్నదా అంటే లేదనే చెప్పాలి. కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ మాత్రమే కాదు, కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌజులు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 98 కి.మీ. ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజీ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టీఎంసీల నీటి వినియోగం. కానీ, కుంగిన రెండు పిల్లర్లను పట్టుకొని కుళ్లిన మెదళ్లతో ఇంత పెద్ద ప్రాజెక్టును బద్నాం చేసే కుట్ర చేస్తున్నది కాంగ్రెస్ సర్కార్. కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు ఆడినంత ఈజీగా ప్రకృతి అబద్ధాలు ఆడదు. ఇటీవల కాంగ్రెస్ మంత్రులు కొండపోచమ్మ సాగర్, మల్లన్నసాగర్ గుండా నీటిని విడుదల చేసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. మరి కాళేశ్వరం కూలిపోతే ఈ నీళ్లెక్కడివి? ఎన్ని అబద్ధాలు చెప్పినా ఆ కాళేశ్వర ముక్తేశ్వరుడే కాంగ్రెస్ కళ్లు తెరిపిస్తాడు. కేసీఆర్ మీద ద్వేషంతో కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిగా నిలిపివేసి పంటలను ఎండబెట్టే కుట్ర చేస్తున్నది. ముమ్మాటికీ ఈ కుట్రను కేసీఆర్ సహించరు. మేడిగడ్డలో సమస్య ఉంటే కన్నెపల్లి పంప్‌హౌజ్ దగ్గర గోదావరి నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉంది. తద్వారా చెరువులు, కుంటలు రిజర్వాయర్లను నింపే అవకాశం ఉన్నది. అది చేయకపోగా ప్రాజెక్టు పాడైపోయిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడుతున్నది. ఈ కుట్రలను గ్రహించిన కేసీఆర్ మరో పోరాటానికి సిద్ధమయ్యారు. తెలంగాణ రైతాంగం కోసం తాను పోరాడి సాధించిన నీళ్లను భూములకు మళ్లించకుండా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని, వారి కుట్రలను ప్రజల ముందు ఎండగట్టేందుకు కేసీఆర్ సిద్ధమయ్యారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ సోయికి వచ్చి రైతాంగానికి నీళ్లు ఇవ్వాలి. లేకుంటే, రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందనటంలో ఎలాంటి సందేహం లేదు. కాళేశ్వరంపై చర్చను కాస్త పక్కనపెట్టి, ఒకసారి బనకచర్ల విషయానికి వద్దాం. తెలంగాణ నీళ్లను చంద్రబాబుకు ధారాదత్తం చేసేందుకు సీఎం రేవంత్ సిద్ధమయ్యాడు. బనకచర్ల పేరుతో చంద్రబాబు గోదావరి జలాలను మళ్లించుకుపోయే కుట్రలు చేస్తుంటే.. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చంద్రబాబుకు భజన చేయడం విడ్డూరంగా ఉన్నది. గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు ఇచ్చి ఎన్ని నీళ్లయినా ఏపీకి తీసుకుపో అంటూ చంద్రబాబుకు రేవంత్ ఆఫర్ చేయడం అతని అవగాహనారాహిత్యానికి నిదర్శనం. గతంలో కేసీఆర్ గోదావరిలో 2,918 టీఎంసీల నీళ్లు తెలంగాణకు కావాలని అడిగారు. కృష్ణాలో 763 టీఎంసీలు కావాలని కేసీఆర్, న్యాయవాదులు పోరాటం చేస్తున్నారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాత్రం కృష్ణాలో 573 టీఎంసీలు చాలని మాట్లాడటం చూస్తుంటే వీరికి తెలంగాణ సాగునీటి రంగంపై ఏపాటి అవగాహన ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. వరద జలాలను మాత్రమే వాడుకుంటామని చంద్రబాబు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాడు. అసలు గోదావరిలో నికరజలాల లెక్కే తేలలేదు, మరి వరద జలాలు ఎక్కడినుంచి వచ్చాయో చంద్రబాబు, అతని శిష్యుడు రేవంత్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి. ఉద్యమ కాలం నుంచి తెలంగాణ నీటి కోసం రాజీలేని పోరాటం చేసింది కేసీఆర్. తెలంగాణ ప్రయోజనాలకు ఎక్కడా భంగం కలుగకుండా కేంద్ర ప్రభుత్వంతో కూడా కొట్లాడింది కేసీఆర్. కానీ, నేడు పదవీ కాంక్షనో లేక తనపై ఉన్న కేసుల భయమో.. ప్రధాని మోదీ, ఏపీ సీఎం బాబు చేతిలో సీఎం రేవంత్ పావుగా మారాడు. అందుకే, తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతూ తన స్వప్రయోజనాలకు భంగం కలుగకుండా చూసుకుంటున్నాడు. కానీ, వారి ఎత్తులు పారవు. కాంగ్రెస్ కుట్రలను ప్రజల్లో చర్చ పెట్టి నీళ్లు ఎత్తుకుపోవాలని చూస్తున్న బాబు ఎత్తులను కేసీఆర్ తప్పకుండా చిత్తు చేస్తారు.

## అన్నదాత సుఖీభవ పథకం అమలుపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



**కదిలించే వార్త/ జులై 31:** వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లకు దిశా నిర్దేశం చేస్తున్న ముఖ్యమంత్రి ఆగస్ట్ 2న 'అన్నదాత సుఖీభవ' పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అదే రోజు పీఎం కిసాన్ పథకం కింద నిధులను విడుదల చేయనున్న కేంద్ర ప్రభుత్వం కేంద్రం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 ఇవ్వనున్న ప్రభుత్వం ఈ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ఇవ్వనున్న ప్రభుత్వం మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000... కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్ట్ 2న విడుదల రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు 'అన్నదాత సుఖీభవ'తో లబ్ది ఇందుకోసం రూ.2,342.92 కోట్ల నిధులను కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం పీఎం కిసాన్ మొదటి విడత కింద రూ.831.51 కోట్లు రైతుల ఖాతాలో జమచేయనున్న కేంద్రం ఆగస్ట్ 2న ప్రకాశం జిల్లా దర్శిలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

## పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన మంత్రి సవిత.





పెనుగొండ **కదిలించే వార్త/ జులై 31:** పెనుకొండ కీర్తిశేషులు మాజీమంత్రి వర్యులు పెనుకొండ మాజీ శాసనసభ్యులు అణగారిన వర్గాలకు న్యాయంచేసేందుకు పోరాడినయోధుడు , ప్రజల మధ్య లేకున్నా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహం కోసం పెనుకొండ పట్టణంలోని స్థల పరిశీలన చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ.

## యాక్సిడెంట్ ప్రమాదంలో మృతి చెందిన మృతదేహాలకు నివాళులర్పించిన మంత్రి సవితమ్మ .







పెనుగొండ **కదిలించే వార్త/ జులై 31:** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం వడిగేపల్లి పంచాయతీ గొల్లపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆంజనేయులు యాక్సిడెంట్ తో చనిపోయారు. గోరంట్ల మండలం దిగువగంగంపల్లి గ్రామానికి చెందిన సంతోష్ నాయక్ అనుమానదస్పంతో మృతి చెందగా భౌతిక కాయలను పోస్ట్ మార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వం వైద్యశాలకు తీసుకుని రాగా అక్కడికి భౌతిక కాయలకు నివాళులు అర్పించి కుటుంబం సభ్యులని పరామర్శించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిష్టానం నిర్ణయమే ఫైనల్

### పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల పోటీపై ఇన్చార్జి మంత్రి సవిత



పులివెందల **కదిలించే వార్త/ జులై 31:** కడప/పులివెందుల పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయడంపై పార్టీ అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. పులివెందుల టీడీపీ కార్యాలయంలో గురువారం ఉదయం నియోజక వర్గ పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవితో కలిసి ఇన్చార్జి మంత్రి సవిత పాల్గొన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పోటీపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో జెడ్పీటీసీ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి మృతిచెందడంతో ఉప ఎన్నిక అనివార్యమైందన్నారు. ఉప ఎన్నికల్లో పోటీపై టీడీపీ అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు ఆదేశానుసారం నడుచు కుంటామని స్పష్టంచేశారు. ఉప ఎన్నికల్లో పోటీకి టీడీపీ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల బరిలో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సతీమణిని గాని, ఆయన తమ్ముడిని గాని బరిలో నిలపాలని నియోజ వర్గ నేతలు, కార్యకర్తలు నిర్ణయించారన్నారు. ఇదే విషయం అధిష్టానం దృష్టికి తీసుకెళతామని, సీఎం చంద్రబాబునాయుడు తీసుకునే నిర్ణయం మేరకు పోటీపై స్పష్టత వస్తుందని వెల్లడించారు. శుక్రవారమే నామినేషన్లకు చివరి రోజని, నేటి సాయంత్రంలోగా అధిష్టానం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఇన్చార్జి మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి పాల్గొన్నారు. అంతకుముందు పులివెందులకు చేరుకున్న ఇన్చార్జి మంత్రి సవితకు తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు.





## పెళ్లి వేడుకకు హాజరైన ఉమామహేశ్వర నాయుడు







కళ్యాణదుర్గం **కదిలించే వార్త/ జులై 31:** అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం రూరల్ మండలం పాపంపల్లి గ్రామానికి చెందిన యలమశెట్టి రామన్న,పద్మావతి ఆహ్వానం మేరకు వారి కుమారుడు యుగంధర్ వెడ్స్ ఉమామహేశ్వరి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అనంతరం వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదినేని ఉమామహేశ్వర్ నాయుడు మరియు ఈ కార్యక్రమంలో కొత్తూరు గ్రామపంచాయతీ సర్పంచ్ రాయపాటి బాబు, జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి తలారి సత్తి, గోపాలరెడ్డి, నరసింహులు,బాలరాజు, పాతలింగ, రాయపాటి అనిల్,వీరేష్, రామాంజనేయులు, రామకృష్ణ,రమేష్, గంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి భాజపా శోభాయాత్ర జిల్లా స్థాయి సమావేశం అంగరంగ వైభవంగా.

శోభాయాత్రలో పార్టీ క్రమశిక్షణ, ఐక్యతకు ప్రదర్శన.

పివిఎన్ మాధవ్ జీవిత ప్రయాణం

కార్యకర్తల ఆధారిత నాయకత్వానికి ప్రతీక.

మోదీ రికార్డు స్థాయి పదవీకాలం ప్రజల నమ్మకానికి నిదర్శనం.

ధర్మవరం మహిళా కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు.

మంత్రి సత్య కుమార్ యాదవ్.





పుట్టపర్తి **కదిలించే వార్త/ జులై 31:** పుట్టపర్తి, సత్యసాయి జిల్లా, జూలై 31 :- భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో జరిగిన శోభాయాత్ర మరియు విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం అద్భుతమైన ప్రజాభాగస్వామ్యం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం శాసన సభ్యులు సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, ఆదోని శాసన సభ్యులు పార్థసారథి, జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్, మరియు వేలాదిగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, మహిళా బృందాలు పాల్గొన్నారు. శోభాయాత్ర %-% భక్తి, క్రమశిక్షణ, ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం పుట్టపర్తిలో సైమా హొటల్ నుండి ఆర్.వి.జె. ఫంక్షన్ హాల్ వరకు జరిగిన శోభాయాత్ర బీజేపీ ఆధ్యాత్మిక భావజాలానికి, సామూహిక క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచింది. ఈ ఊరేగింపును పి.వి.ఎన్. మాధవ్, మరియు మంత్రి సత్య కుమార్ యాదవ్ ఉత్సాహభరితంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ యాత్ర ద్వారా పార్టీ కార్యకర్తల అంకితభావం, పార్టీ పట్ల విశ్వాసం స్పష్టంగా ప్రత్యక్షమైంది. విస్తృత స్థాయి సమావేశం నాయకత్వానికి కార్యకర్తల మద్దతు శోభాయాత్ర అనంతరం జరిగిన జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశంలో సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.పోకాల వంశీ నందెగ్ర మాధవ్, ఈరోజు రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు అంటే అది ఆయనకున్న నిబద్ధత, అహంభావం లేని ఆచరణ, కార్యకర్త స్థాయిలో మొదలైన విశ్వాస ప్రయాణం ఫలితమే. ఆయన ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా తమ రాజకీయ జీవితం ప్రారంభించారు. అనంతరం యువమోర్చా అధ్యక్షుడిగా పార్టీని ఉత్సాహంగా ముందుకు నడిపారు. ఇవాళ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మాధవ్ నిజమైన క్షేత్రస్థాయి నేతకు నిదర్శనం. పార్టీలో శ్రమించి ఎదగాలనే ఆశయాన్ని కలిగిన ప్రతి కార్యకర్తకు ఆయన ప్రస్థానం ఒక ఉత్తమ ఉదాహరణ. పార్టీలో పదవులు వారసత్వంగా రాకపోయినా, నిబద్ధతతో పనిచేస్తే ఎక్కడి నుంచైనా నాయకత్వం వరుసలోకి రావచ్చని ఆయన నిరూపించారు. ఇలాంటి నాయకుడి పట్ల కార్యకర్తల ప్రేమ, గౌరవం ఈ సభలో స్పష్టంగా కనిపించింది అని మంత్రి పేర్కొన్నారు. ధర్మవరం నుండి తెల్లవారుజామున నుండే కార్యక్రమానికి తరలివచ్చిన మహిళా





కార్యకర్తల క్రమశిక్షణకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రధానమంత్రి మోదీ నాయకత్వం పట్ల గర్వాభిప్రాయం వ్యక్తం చేస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై ప్రశంసలు కురిపిస్తూ మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ పటముపై తన గుర్తింపును మరింత బలంగా చాటింది. త్వరలో ఆయన జవహర్‌లాల్ నెహ్రూ గారిని అధిగమించి, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన నేతగా నిలవనున్నారు. ఇది ప్రతి దేశ భక్తుడికి గర్వించదగ్గ విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి, బిజెపి జిల్లా ఇన్చార్జ్ బాలకృష్ణ యాదవ్, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసే దేవానంద్, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశి, పార్లమెంట్ సంయోజక్ హిందూపురం రమణమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేశ్ రెడ్డి గారు, శ్రీ తలుపుల గంగాధర్, %ూ.ు%.అంజినేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు %దీ%.అమర దేవేంద్ర, .హరికృష్ణ గౌడ్, సాకే ఓబులేసు, బిజెపి సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల పోషణ చట్టం 2007 పై అవగాహన కల్పించాలి.

వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు.

– జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్




పుట్టపర్తి **కదిలించే వార్త/ జులై 31:** వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ,సహాయ సంచాలకులు ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ శ్రీ అభిషేక్ కుమార్ అధ్యక్షతన తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం, 2007, తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ నియమావళి 2011 పై జిల్లా స్థాయి సీనియర్ సిటిజెన్ కమిటీ సమావేశం మరియు జిల్లా అధికారులకు ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తప్పవు అన్నారు, ఈ చట్టం ద్వారా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా అధికారులకు సూచించారు. చాలా కుటుంబాల్లో వృద్ధులు నిర్లక్ష్యానికి, అగౌరవానికి గురవుతున్నారని, ఇలాంటి దుస్థితిని నివారించడానికే ఈ చట్టం రూపొందించబడిందని తెలియచేసారు. అలాగే ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెంబెర్లు తమ సందేహాలను , వృద్దులకు కావాల్సిన కనీస అవసరాల గురించి సంబంధిత శాఖ లకు ప్రతిపాదనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ నల్లప్ప సీనియర్ అడ్వొకేట్, జిల్లా న్యాయ సేవధికార సంస్థ, అనంతపురము వారు "తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం, 2007" పై అవగాహన కల్పిస్తూ సెక్షన్ 23 ప్రకారం తల్లిదండ్రులు ఇచ్చినటువంటి ఆస్తిని తిరిగి తీసుకోనవచ్చు మరియు సెక్షన్ 24 ప్రకారం తల్లిదండ్రులను సంరక్షణ నిర్లక్ష్యం చేస్తే 3 నెలల జైలు శిక్ష మరియు 5 వేలు జరిమానా కూడా విధించబడుతుందని తెలియ జేయడం జరిగినది. ఈ అవగాహన కార్యక్రమము నందు పుట్టపర్తి, ధర్మవరం రెవెన్యూ డివిజనల్ అధికారులు సువర్ణ, మహేష్, సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, అనంతపురము మరియు శ్రీ సత్యసాయి జిల్లా వారు శ్రీమతి జి. అర్చన, జిల్లా ఆరోగ్య మరియు వైద్య అధికారి, జిల్లా కొ- ఆర్డినటర్ హాస్పిటల్ సర్వీసెస్, ప్రాజెక్టు డైరెక్టర్, డి.ఆర్.డి.ఎ, , పోలీసు శాఖ వారు, సీనియర్ సిటిజెన్ కమిటీ సభ్యులు మరియు విభిన్న ప్రతిభావంతులు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో ప్రభుత్వ ఆంక్షలపై అనంత మండిపాటు

అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ జులై 31:** అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మీడియా సమావేశం అనంత వెంకటరామిరెడ్డి కామెంట్స్ : వైఎస్ జగన్ ప్రజల వద్దకు వెళ్తున్నాడంటే ప్రభుత్వం భయపడిపోతోంది. వైఎస్ జగన్ ఎక్కడ పర్యటనకు వస్తున్నారన్నా జనం రాకుండా అడ్డుకుంటున్నారు. నెల్లూరు పర్యటన సమయంలో గ్రామాల చుట్టూ జేసీబీలతో గుంతలు తీయడం.. కంచెలు వేయడం.. వేలాది మందికి నోటీసులు ఇవ్వడం ఏంటి? ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ లేదు. గతంలో చంద్రబాబు మూడు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇంత అధ్వానంగా ఎప్పుడూ చూడలేదు. అప్పుడెప్పుడో కరెంట్ చార్జీలపై ప్రజలు ఆందోళనలు చేస్తే గుర్రాలతో తొక్కించారు. వైఎస్ జగన్ పర్యటలను అడ్డుకోవడం ఎవరి తరం కాదు దేశంలోనే అత్యంత ప్రజాదరణ ఉన్న అతి కొద్ది మంది నాయకుల్లో వైఎస్ జగన్ ఒకరు. జనం నుంచి జగన్‌ను ఎవరూ వేరుచేయలేరు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకిరణాలను ఎలా అయితే అడ్డగించలేరో ఇది కూడా అంతే.. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. ఐఏఎస్, ఐపీఎస్‌లు




స్వతంత్రంగా పని చేయండి. మీరు వారి చెప్పుచేతల్లోకి వెళితే భవిష్యత్‌లో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. వైసీపీని రాజకీయంగా లేకుండా చేయాలన్న కుట్రలతోనే అక్రమ అరెస్టులు.. ఇప్పటికే ఎమ్మెల్యేలు, మంత్రులుగా పనిచేసిన వారిని అరెస్ట్ చేశారు. అక్రమ కేసులు, అరెస్టులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ భయపడదు. నెల్లూరుకు వైఎస్ జగన్ వెళ్తున్న సమయంలో ప్రభుత్వం తీరును చూసి దేశమంతా విస్మయం చెందతోంది. వైఎస్ జగన్ పులివెందుల ఎమ్మెల్యే మాత్రమే.. 11 మంది ఎమ్మెల్యేలే ఉన్నారని వ్యంగ్యంగా మాట్లాడారు. మరి పులివెందుల ఎమ్మెల్యే బయటకు వస్తే ఎందుకంత భయపడుతున్నారు? ఇచ్చిన హామీలు అమలు చేయలేక.. అవినీతిలో కూరుకుపోయి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో పరిపాలన కూడా చేసుకోలేని పరిస్థితికి ప్రజలే తెస్తారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అన్యాయం జరిగితే ప్రత్యేక యాప్ తీసుకొస్తున్నాం. అందరి చిట్టా అందులో పెడతాం. అన్నీ కౌంట్ అయితాయి. అధికార పార్టీ ఎమ్మెల్యేలు మమ్మల్ని నియోజకవర్గాలకు రానివ్వమని అంటారు. మీటింగ్‌లు పెట్టుకోకూడదని అంటారు. ఇది మంచి పద్ధతి కాదు. కూటమి ప్రభుత్వంలో అందరి పాపాలు లెక్కిస్తున్నాం. అధికార పార్టీ నేతలు చేస్తున్న అన్యాయాలు మర్చిపోకుండా ఎప్పటికప్పుడు యాప్‌లో భద్రపరుస్తాం. అధికార మార్పిడి జరిగాక ఎలాంటి శిక్షలు వేయాలో ప్రజాస్వామ్యబద్ధంగానే వేస్తాం.

## ఉమ్మడి అనంతపురం జిల్లా రైతు సమస్యలపై అనంత ప్రెస్‌మీట్

అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ జులై 31:** అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మీడియా సమావేశం




### అనంత వెంకటరామిరెడ్డి కామెంట్స్ :


గత ఏడాది మారిగానే ఈ ఏడాది కూడా ఉమ్మడి అనంతపురం జిల్లా కరువు కోరల్లో చిక్కుకుంది. రైతాంగంపై వరుణుడి కటాక్షం లేదు.. పాలకుల కరుణ లేదు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఖరీఫ్ ప్రారంభంలో అరకొరగా వర్షాలు కురిస్తే వేరుశనగ, పత్తి, ఆముదం, కందులు సాగు చేశారు. ఇప్పుడు ఆ పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 15 లక్షల ఎకరాలు ఉంది. కానీ ఈ ఏడాది కార్తెలు అయిపోయినా ఇప్పటి వరకు కేవలం 3.94 లక్షల ఎకరాల్లోనే వివిధ పంటలు సాగు చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో వేరుశనగ 8 లక్షల ఎకరాలకు పైగా సాగు చేసేవారు. కానీ నేడు 1.63 లక్షల ఎకరాల్లోనే విత్తనం సాగు చేశారు.

### ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగు విషయంలో ఆలోచన చేసే పరిస్థితి లేదు.

రైతాంగం, వర్షాభావ పరిస్థితులు, కరువు పరిస్థితులపై జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆలోచన చేయకుండా కాలయాపన చేస్తున్నారు. వ్యవసాయ అధికారుల నుంచి కలెక్టర్ వరకు కరువు పరిస్థితుల నుంచి ఎలా బయటపడాలో ప్రణాళిక రూపొందించుకోలేదు. ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ లేదు. "చంద్రబాబు వస్తూ వస్తూ వెంబడే కరువు తీసుకొస్తారు. కరువు%-%చంద్రబాబు కవలపిల్లలు. ఆనాడు అపరభగీరథుడు పైనుంచి గంగను తీసుకొచ్చినట్లు చంద్రబాబు ఎప్పుడొచ్చినా కరువు తీసుకొస్తాడు" అని రాయలసీమలో అంటుంటారు. గత ఏడాది, ఈ ఏడాది పరిస్థితులు చూస్తే అలాగే ఉంది. తుంగభద్ర డ్యాంలో నీరు పుష్కలంగా ఉన్నాయి. అవి సముద్రం పాలవుతున్నా ప్రణాళిక లేక పనులు సకాలంలో పూర్తి చేయకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. వైఎస్ జగన్ హయాంలో ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించేది. చంద్రబాబు వచ్చాక రైతులే ప్రీమియం చెల్లించాలని నిబంధన పెట్టారు. బీమా ప్రీమియం చెల్లింపు గడువు ముగిసినా చాలా మంది రైతులు కట్టలేదు. వైఎస్ జగన్ హయాంలో పీఎం కిసాన్‌తో కలిపి రైతు భరోసా కింద ఏటా రూ.13500 పెట్టుబడి సాయం అందజేశాం. గత ఎన్నికల సమయంలో కేంద్రంతో సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. తీరా అధికారంలోకి వచ్చాక కేంద్రంతో కలిపి ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది రైతుకు ఎగనామం పెట్టారు. ఈ ఏడాది కేంద్రంతో ముడిపెడుతున్నారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఐదేళ్ల పాటు రాష్ట్రంలో దాదాపు 53 లక్షల 58 వేల మంది రైతులకు రైతు భరోసా అందజేశాం. ఉమ్మడి అనంతపురంలో వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు 5 లక్షల 74 వేల మందికి రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందజేశాం. కూటమి ప్రభుత్వంలో ఇప్పుడిస్తారో తెలియని పరిస్థితి ఉంది. ఎంత మందికి ఇస్తారో తెలియదు. రైతులు ఈ%-%కేవైసీ, ఎన్‌పీసీఐ లింక్ కష్టాలు పడుతున్నా అధికార యంత్రాంగానికి పట్టడం లేదు. హెచ్ఎల్‌సీ కింద అక్కడక్కడా నాట్లు వేద్దామనుకుంటే ఎరువుల కొరత వేధిస్తోంది. రెండు నెలల క్రితమే మీడియా సమావేశంలో ఎరువుల ప్రస్తావన తెచ్చాం. కానీ ప్రభుత్వంలో స్పందన లేదు. ఈ రోజు రైతాంగం బ్లాక్‌లో ఎరువులు కొంటున్న పరిస్థితి. అక్కరకు లేని ఫర్టిలైజర్స్ కొంటేనే ఎరువులు ఇస్తామంటున్న పరిస్థితి ఉంది. అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై రైతాంగాన్ని ముంచుతున్నారు. ఓ వైపు భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. బోర్లన్నీ ఎండిపోతున్నాయి. రిగ్గులు రేట్లు పెంచేశారు. జిల్లాలో ఉద్యాన పంటలు ఎక్కువ. ఆ రైతుల పరిస్థితి కూడా దారుణంగా ఉంది. ఇప్పటికైనా మంత్రులు, ప్రజాప్రతినిధులు వ్యవసాయంపై సమీక్ష చేయండి. గత ఏడాది ఖరీఫ్, రబీలో ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి తెస్తారా? ఐఏబీ (ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డ్) సమావేశం ఇంకా పెట్టలేదు. నీరు ఉన్నా తెచ్చుకోలేని పరిస్థితి ఉంది. మేం రైతులు, ప్రజాసమస్యలపై మాట్లాడితే దూషించడం వరకే ప్రజాప్రతినిధులు పరిమితం అవుతున్నారు. ఇలాంటి దారుణ పరిస్థితి ఎన్నడూ చూడలేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రకటనలకే పరిమితం కావద్దు. రైతాంగాన్ని ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలి. సంక్షేమ పథకాల్లో ఎలా కోతలు పెట్టాలా? అనే ఆలోచనలోనే ప్రభుత్వం ఉంది. తల్లికి వందనం కూడా అలాగే చేశారు. ఇప్పుడు అన్నదాత సుఖీభవలో కూడా కొర్రీలు పెట్టి రైతుల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించడం లేదు. రైతు భరోసా కేంద్రాలు ఉన్నా అక్కడ సిబ్బందిని వాడుకోని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. వైఎస్ జగన్ అందించిన సంక్షేమ పథకాల కారణంగా జిల్లాలో వలసలు తగ్గిపోయాయి. కానీ నేడు మళ్లీ వలసలు ప్రారంభం అయ్యే పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం స్పందించకపోతే కలిసి వచ్చే పార్టీలు, రైతులతో కలిసి పోరాటానికి సిద్ధంగా ఉన్నాం అన్నారు.

## విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం

అనంతపురం కదిలించే వార్త/







**జులై 31:** అనంతపురం జిల్లా ఓల్డ్ టౌన్ లోని జూనియర్ కాలేజీలో గంజాయి మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్యపరమైన, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాలపై సమగ్రమైన అవగాహన కల్పించబడింది. ఈ సందర్భంలో "డ్రగ్స్ ఒద్దు బ్రో" అనే నినాదంతో మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా యువతలో చైతన్యం కలిగించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. మాదకద్రవ్యాల వల్ల విద్యాభవిష్యత్తు, కుటుంబ జీవితం ప్రమాదంలో పడతాయన్న సందేశాన్ని విద్యార్థులకు అందజేశారు. అలాగే, ఈగల్ సెల్ ద్వారా అందించబడుతున్న టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1972 గురించిన సమాచారం విద్యార్థులకు అందించబడింది. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, లేదా వినియోగానికి సంబంధించిన అనుమానాస్పద సమాచారం ఉన్న పక్షంలో వెంటనే ఈ నంబర్‌కి సమాచారం ఇవ్వాలని సూచించబడింది. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తత, చట్టపరమైన అవగాహన మరియు సామాజిక బాధ్యతాభావం పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించబడింది.

# అహుడా పరిధిలో ల్యాండ్ బ్యాంకు ని గుర్తించాలి.

### ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ






కదిలించే వార్త అనంతపురం, జూలై 31: అవుడా పరిధిలో ల్యాండ్ బ్యాంక్ ని గుర్తించాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత శాధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో అహుడా విభాగం లోని ప్రణాళిక మరియు ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గురువారం నిర్వహించే ఈ సమావేశంలో ఇప్పటివరకు అహుడ అభివృద్ధి పనులపై జరిగిన పురోగతిపై ఇన్చార్జి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలను మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో అహుడా పరిధిలో అవసరమైన ల్యాండ్ బ్యాంక్ ని ఎక్కువగా గుర్తించాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఎం ఐ జి లేఔట్ లలో జరిగిన అభివృద్ధి పనుల గురించి ఆరా తీశారు. అనంతపురం, మడకశిర, కళ్యాణ్ దుర్గం, గుత్తి, పుట్టపర్తి హిందూపురం, పెనుగొండ తదితర ప్రాంతాలలో అ హు డా కు సంబంధించి చేపట్టిన చర్యలు మరియు ప్రస్తుత స్థితిగతులను అధికారుల ద్వారాఅడిగితెలుసుకున్నారు. ముఖ్యంగా అనుమతులు లేని, క్రమబద్ధీకరణ కానీ ప్లాట్ల రిజిస్ట్రేషన్ లకు కచ్చితంగా అనుమతి పొందాల్సి ఉంటుందని ఇంచార్జ్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లు నిర్మాణాలకు ఏవైనా అడ్డంకులు ఉంటే తన దృష్టికి తెచ్చిన యెడల వాటి పరిష్కారానికికృషిచేస్తామన్నారు. అనుమతులేని క్రమబద్ధీకరణ చేసుకొని వారిపై జిల్లా పంచాయతీ అధికారి సమన్వయం చేసుకొని ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకునే విధంగా నోటీసులనుజారీచేయాలన్నారు.నగర ,పట్టణ కేంద్రాలలో ప్రజలకు నివాస యోగ్యమైన ప్రాంతాలకు దగ్గరగా భూములను ఎంపిక చేయాలన్నారు. అహుడా భూ సేకరణ లో పెండింగ్ లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఆయా లేఔట్స్ లలో డ్రైనేజీ , రోడ్లు, వాటర్ ట్యాంకు తదితర మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అహుడా మరియు రెవెన్యూ శాఖ సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అహుడా కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ అధికారి ఇషాక్, ఈ ఈ దుష్యంత్, జెపిఓ హరీష్, సర్వేయర్ శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.


## పెనుకొండపై పరిటాల రవి ముద్ర చెరిగిపోదు.. పరిటాల సునీత

### ఆయన ఎప్పటికీ గుర్తుండేలా కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం హర్షణీయం

### మంత్రి సవితతో పాటు పరిటాల అభిమానులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు










పెనుగొండ **కదిలించే వార్త/ జులై 31:** పెనుకొండ నియోజకవర్గంపై మాజీ మంత్రి వర్యులు, టిడిపి నాయకులు స్వర్గీయ పరిటాల రవీంద్ర ముద్ర ఎప్పటికీ చెరిగిపోదని రాప్తాడు ఎమ్మెల్యే, పరిటాల రవీంద్ర సతీమణి పరిటాల సునీత అన్నారు. పెనుకొండ కేంద్రంగా పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు మంత్రి సవిత వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ విగ్రహ ఏర్పాటుకు సంబంధించి స్థల పరిశీలన కూడా చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మంత్రి సవితతో పాటు పరిటాల అభిమానులకు, శ్రేయోభిలాషులకు, టీడీపీ శ్రేణులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆరోజు భూస్వామ్య విధానాలు, పెత్తందారులకు వ్యతిరేకంగా పేదల పక్షాన నిలబడిన నాయకుడు, అణగారిన వర్గాలకు న్యాయంచేసేందుకు పోరాడిన పోరాటాల యోధుడు, ప్రజల మధ్య లేకున్నా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు పరిటాల రవీంద్ర అని అన్నారు. పెనుకొండ కేంద్రంగా ఈ దౌర్జన్యాలను పరిటాల రవి ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. ఎన్నో కుటుంబాలకు ఆయన అండగా నిలిచారన్నారు. అందుకే నేటికీ ఆయన్ని ఒక దేవుడిగా కొలుస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా మంత్రిగా పెనుకొండ, రాప్తాడు నియోజకవర్గాల్లో ఆయన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయన భావితరాలకు కూడా గుర్తుండే విధంగా పెనుకొండలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా మంత్రి సవితతో పాటు పరిటాల అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పరిటాల సునీత అన్నారు.

# బాబు "స్మార్ట్" దోపిడీ "మీటర్లు"

### నిర్బంధం కాదు అనుమతి అవసరం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్



కడప **కదిలించే వార్త/ జులై 31:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ సారధి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కరెంటు చార్జీలు పెంచబోమని ఒకవైపు ప్రకటన చేస్తూ, మరోవైపు నిర్బంధంగా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తూ పరోక్షంగా ప్రజలను దోపిడీకి గురి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ విమర్శించారు. కడపలోని తన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు స్మార్ట్ కానీ, దోపిడీ మీటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సుమారు రెండు కోట్ల మేర స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల ద్వారా యూనిట్ ధర రెండు రూపాయల పది పైసల నుంచి ఏడు రూపాయల వరకు పెరగనున్నట్లు విమర్శించారు. ఈ ఆర్థిక భారం ప్రజల నెత్తిన వేయడం దారుణమన్నారు. గత వైసిపి ప్రభుత్వం కరెంటు చార్జీల రూపంలో 32 వేల కోట్ల రూపాయలు అదనంగా ముక్కు పిండి వసూలు చేసిందని ఆరోపించారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం 72 వేల కోట్ల రూపాయలు ఈ స్మార్ట్ మీటర్ల ద్వారా దోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సంయుక్తంగా ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా తన స్నేహితుడు అదానీ గ్రూపు నకు ఈ స్మార్ట్ మీటర్ల కాంట్రాక్టు అప్పగించారన్నారు. అందువల్ల అదాని కంపెనీకి 3 లక్షల కోట్ల రూపాయలు లాభాలను అర్జించే దిశగా దేశవ్యాప్తంగా చర్యలు చేపట్టడం శోచనీయమన్నారు. ఈ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నెత్తిన స్మార్ట్ మీటర్ల రూపంలో లక్షల కోట్లు, వేల కోట్లు దోపిడీకి ప్రణాళిక రచించి అమలు చేస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికే కడప నగరంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో బలవంతంగా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసమ ని ప్రశ్నించారు. విద్యుత్ సంస్థలు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు నిబంధనలలో వినియోగదారులు కోరితే తప్ప ఆ మీటర్లను ఏర్పాటు చేయకూడద న్న నిబంధన ఉందన్నారు. అయితే ట్రాన్స్ కో , జెన్ కో సంస్థలు ఆదానీ గ్రూపు సంస్థతో లాలూచీపడి, ప్రభుత్వ పెద్దల ప్రమేయంతో నిర్బంధంగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. స్మార్ట్ మీటర్ల ద్వారా ఏడు రూపాయలు ఒక యూనిట్ ధర ప్రజలు చెల్లాన్ చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ దోపిడీకి ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వం, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాన్ని ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు సిద్ధమయ్యారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ఈ నిలువు దోపిడీ నీ అరికడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచిత మెటీరియల్ పంపిణీ



కడప **కదిలించే వార్త/ జులై 31:** శ్రీరాములు రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచిత మెటీరియల్ పంపిణీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్స్ విద్యార్థినీ విద్యార్థులకు హిస్టరీ అధ్యాపకులు శ్రీరాముల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరాములురెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వారి సహాయ సహకారాలతో ప్రిన్సిపల్ గారి చేతుల మీదుగా పోటీ పరీక్షలు గానూ ఉచిత మెటీరియల్ హెచ్ఈసి, సీఈసీ ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం పంపిణీ చేయడం జరిగినది. పేద విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఈ మెటీరియల్ ఎంతో ఉపయోగపడే విధంగా పంపిణీ చేయడం జరిగినది. కావున విద్యార్థులు సక్రమంగా ఉపయోగించుకొని మంచి మార్కులు సాధించి కళాశాల అభివృద్ధి కొరకు పాటుపడాలని కొనియాడారు. అనంతరం శ్రీరాములు రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు ఎప్పుడు ఏమో అవసరం వచ్చినా మా ట్రస్టు ద్వారా మీకు సాయ సహకారాలు అందించడానికి ఎప్పటికీ ముందు ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకుల హబీబుల్లా , లైబ్రరీ ఇన్ రామసుబ్బయ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజారావు, సుధాకర్ రాజా, తెలుగు అధ్యాపకులు చంద్రమౌళి, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అడవిలోకి దారి సౌకర్యం లేకుండా కంకర తవ్వకాలు.

### -గిరిజనుల ఆందోళన కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని రాజ్



సత్యవేడు **కదిలించే వార్త/ జులై 31:** పి వి పురం పంచాయతీ చమర్థకండ్రిగ గిరిజనులకు అడవిలోకి దారి సౌకర్యం లేకుండా కంకర తవ్వకాలు జరుపుతున్నట్టు తిరుపతి జిల్లా సత్యవేడు నియోజవర్గ సిపిఐ కార్యదర్శి చిన్ని రాజ్ ఆరోపించారు.కంకర తవ్వకాలు వల్ల తలెత్తుతున్న ఇబ్బందులను తొలగించాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద చమర్థకండ్రిగ గిరిజనులు ఆందోళన చేశారు.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని రాజ్ మాట్లాడుతూ చమర్థకండ్రిగ గిరిజన కాలనీ చుట్టూ సెవెన్ హిల్స్,లక్ష్మీనరసింహ,లక్ష్మీబాలాజీ కంకర క్వారీలు నడుస్తున్నట్టు పేర్కొన్నారు.అయితే ఈ క్వారీ తవ్వకాల వల్ల గిరిజనులు అడవిలోకి వెళ్లడానికి దారి లేకుండా పోయిందన్నారు.గిరిజనులు అడవిలోకి వెళ్లి బూరగబంక,తేనె,నెల్లికాయి ఫలాలను తీసుకొచ్చి వాటి విక్రయం ద్వారా బతుకు జీవనం కొనసాగిస్తున్నట్టు చెప్పారు.అడవి తల్లిపై ఆధారపడ్డ గిరిజనులకు దారి సౌకర్యం లేకుండా కంకర వారి యాజమాన్యాలు పూనుకోవడం దుర్మార్గమన్నారు. పైగా ఇక్కడ నడుస్తున్న కంకర క్వారీలు సామర్థ్యానికి మించి పేలుళ్లు జరపడం వల్ల గిరిజనులు నివసిస్తున్న ఇంటి గోడలు పగుళ్లు బారిందన్నారు.దీంతోపాటు గిరిజనులకు ఇచ్చిన ఇంటి స్థలాలను కూడా జెకె కంకర క్వారీ కబ్జా చేసినట్టు ఆయన ఆరోపించారు.సర్వే నెంబరు 10,23,27 లోని కాలువలు, చెక్ డ్యాము సైతం ఆక్రమించుకొని క్వారీ త్రవ్వకాలు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్నట్టు ఆరోపించారు.పైగా సర్వేనెంబర్ 11లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పేరుతో ఉన్న నాలుగు ఎకరాల భూమి కూడా క్వారీపరమై,రెండు మూడు చేతులు కూడా మారిందన్నారు.క్వారీ తవ్వకాలు వల్ల గిరిజనులకు తాగునీరు అందిస్తున్న చేత బావి ఎండిపోయింది అన్నారు.పైగా పంచాయతీ కుళాయిల ప్రధాన పైపులైను దెబ్బతినడంతో తాగునీటి సరఫరా కావడం లేదు అన్నారు.అలాగే ఓబుల్ రాజ్ కండ్రిగలో అక్కడ దళితులకు గిరిజనులకు ఇచ్చిన భూములు సైతం పెత్తందారుల గుప్పెట్లో ఉన్నట్టు ఆరోపించారు. అందువల్ల చమర్తి కండిగలో అన్యాక్రమైన భూములపై సమగ్ర సర్వే చేసి గిరిజనులకు న్యాయం చేయాలని అధికారులు కోరారు.దాదాపు గంటపాటు ఆందోళన నిర్వహించిన అనంతరం స్థానిక తహసిల్దారు రాజశేఖర్కు గిరిజనులు వినతి పత్రం సమర్పించారు. దీనిపై తహసిల్దార్ రాజశేఖర్ స్పందిస్తూ క్షేత్రస్థాయిలో స్థాయిలో పరిశీలించి గిరిజనులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాను అని హామీ ఇచ్చారు.ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ నాయకులు చంద్ర,మురళి రైతు సంఘం నాయకులు ధనుంజయులు స్థానిక గిరిజన సంఘం నాయకులు శ్రీను,సుధాకర్ ఓబుల రాజు కండ్రిగ దళిత సంఘం నాయకులు చిరంజీవి రవి పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దారు గా జయారాములు సేవలు చిరస్మరణీయం.

### -ఎమ్మెల్యే ఆదిమూలం, ఆర్.డి.ఓ భానుప్రకాష్ వెల్లడి

### -నారాయణవనం తహశీల్దారుకు ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు



నారాయణవనం **కదిలించే వార్త/ జులై 31:** నారాయణవనం తహశీల్దారుగా ఎం.జయారాములు సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం, శ్రీ కాళహస్తి ఆర్.డి.ఓ భాను ప్రకాష్ కొనియాడారు .గురువారం సాయంత్రం నారాయణవనం సిద్దార్ధ కళాశాల సెమినార్ హాల్ లో తహశీల్దారు ఎం.జయారాములు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఆర్డీఓ భాను ప్రకాష్ లు ముఖ్య అతిథిగా పాల్గొని తహశీల్దారు ఎం.జయారాములు ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీవైఈఓ ప్రభాకర్ రాజు, తహశీల్దారులు, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హెూటల్ తనిఖీలు నాణ్యత పాటించండి - ప్రజల ఆరోగ్యాలు కాపాడండి




పురపాలక కమిషనర్ రాముడు **కదిలించే వార్త/ జులై 31:** పులివెందుల జులై 31 పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని హెూటలలో టి దుకాణాలలో నాణ్యత పాటించండి ప్రజల ఆరోగ్యాలు దృష్టిలో ఉంచుకొని కాపాడండి అన్ని పులివెందుల పొరపాల కమిషనర్ రాముడు సూచించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా గురువారం మున్సిపల్ కమిషనర్ డి.రాముడు వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలతో కలిసి ఈ రోజు ఉదయం పలు టీ మరియు కాఫీ షాపులను తనిఖీ చేశారు.నాణ్యమైన ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించని ఐ.ఎస్. ఐ.మార్క్ కలిగిన టి మరియు కాఫీ పొడులనే %శ్రీ%వాడాలని షాపు యజమానులకు సూచించారు.అంతేకాక టీ షాపుల యందు క్యాన్సర్కు కారణమయ్యే పేపర్ గ్లాస్ లను ఉపయోగించరాదు అన్నారు. అనంతరం వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు మారుతీ హాల్ రోడ్డు నందలి పలు కర్రీస్ షాపులను తనకీ చేసి ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు

## మరమ్మత్తులకు నోచుకోని వాటర్ ప్లాంట్

### చోద్యం చూస్తున్న ఆర్టీసీ అధికారులు




పులివెందుల **కదిలించే వార్త/ జులై 31:** పులివెందుల పట్టణ పరిధిలోని నూతన ఆర్టీసీ బస్టాండ్ గ్యారేజ్ లో గల వాటర్ ప్లాంట్ మరమ్మతులకు నోచుకోక, డ్రైవర్లకు కండక్టర్లకు త్రాగునీరుకు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు ఆర్టీసీ సిబ్బంది చోద్యం చూడడం జరుగుతుందని డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్, సిబ్బంది వాపోతున్నారు. ఈ సందర్భంగా కండక్టర్లు డ్రైవర్లు ఆర్టీసీ గ్యారేజీ లో పనిచేస్తున్న సిబ్బంది పత్రికాముకంగా తెలియజేస్తూ గ్యారేజీలో ఉన్న వాటర్ ప్లాంట్ గత కొంతకాలంగా చెడిపోయినందువలన, మంచినీరు లేక పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, సంబంధిత అధికారులకు పలుమార్లు వారి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు డ్రైవర్లకు కండక్టర్లకు సిబ్బందికి దాహార్తి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో ఉపయోగించుకోవాలి

### అవాంఛనీయ సంఘటనలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

### పులివెందుల అర్బన్ చాంద్ బాషా




పులివెందుల **కదిలించే వార్త/ జులై 31:** రానున్న జడ్పిటిసి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామ ప్రజలు ఏలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు నిర్వహించే చట్టరీత్యా నేరుస్థలవుతారని, ప్రశాంత వాతావరణంలో మీ ఓటు హక్కుల ఉపయోగించుకోవాలని గ్రామ ప్రజలకు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా

**ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు**

పులివెందులలో జరగబోవు జడ్పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా బుధవారం రాత్రి పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ తన సిబ్బందితో వెళ్లి ఆర్ .తుమ్మలపల్లి గ్రామంలో ప్రజలతో మమేకమై రాబోవు జడ్పిటిసి ఎలక్షన్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో ఉపయోగించుకోవాలని వారికి కౌన్సిలింగ్ ఇచ్చినారు. ఇందుకు ఎవరైనా అతిక్రమించిన ఎడల వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండరాదని సభలు సమావేశాలు జరపరాదని తెలియజేసినారు.లి ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పందులు కుక్కల బెడదతో ప్రజలు వాహనదారులు ఇబ్బందులు





పులివెందుల **కదిలించే వార్త/ జులై 31:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని గోపి విహార వీధి నుండి అటుగా బీసీ హాస్టల్ దగ్గర ఉన్న చర్చి సమీపంలో నగరగుట్ట ప్రాంతంలో పందులు కుక్కల బెడదతో ప్రజలు పిల్లలు పలు ఇబ్బందులకు గురి కావడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా కుక్కలతోనూ పందులతోనూ దుర్వాసన, మరియు చిన్నపిల్లలను కుక్కలు కలవడం అనారోగ్య పాలు కావడం తదితర ప్రమాదాలకు గురి కావడం జరుగుతోందని సంబంధిత మున్సిపాలిటీ అధికారులు వీటిపై దృష్టి పెట్టి ప్రజలకు చిన్నపిల్లలకు కలుగుతున్నటువంటి నష్టాలు ఇబ్బందుల నుండి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని ఆ ప్రాంతవాసులు వాపోయారు.

## సాయినాధునికి ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం



పులివెందుల**కదిలించే వార్త/ జులై 31:** పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో శ్రావణమాసం గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండిపెండెంట్ ఫిల్మ్ జామురాత్రి ట్రైలర్ విడుదల చేసిన ప్రొడ్యూసర్ మంజునాథరెడ్డి



పులివెందులకదిలించే వార్త/ జులై 31: పులివెందుల పట్టణంలోని రంగనాథ స్వామి గుడి సమీపంలో ఉన్న కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న మై రాస్ కిచెన్ రెస్టారెంట్లో జామురాత్రి ఇండిపెండెంట్ ఫిల్మ్ ట్రైలర్ను మా ఊరి సినిమా, రిచ్ కిడ్ సినిమా ప్రొడ్యూసర్ మంజునాథ్ రెడ్డి ట్రైలర్ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జామురాత్రి ఇండిపెండెంట్ ఫిలిం ప్రొడ్యూసర్ అర్వ నాయుడు, నంద వర్ధన్ నాయుడు, డైరెక్టర్ దాసరి అవినాష్ తీసిన ఇండిపెండెంట్ ఫిలిం ఎంతో బాగుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ జామురాత్రి ఇండిపెండెంట్ ఫిలిం ను డైరెక్టర్స్ కట్ యూట్యూబ్ ఛానల్ లో చూసి సబ్స్క్రైబ్ చేసుకొని వారిని ఆదరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా దాసరి అవినాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ ఇండిపెండెంట్ ఫిలిం చూసి లైక్ చేసి, ఆదరించాలన్నారు. పులివెందుల హరి యూట్యూబ్ ఛానల్ రైతుబిడ్డ హరి మాట్లాడుతూ ఈ ఇండిపెండెంట్ లఘు చిత్రాన్ని తీసేందుకు అవినాష్ అన్న టీం ఎంతో కష్టపడ్డారు అన్నారు. ప్రతి ఒక్కరు వారిని ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కెమెరామెన్, తౌషిఫ్ కె డి అసోసియేట్ డైరెక్టర్ మణిదీప్,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రామ్ నర్రవుల, లైన్ ప్రొడ్యూసర్ పట్నం శివ, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మురళి ,రాఘవేంద్ర రెడ్డి, పఠాన్, భాష, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు డ్రోన్స్ సదుపాయాలను సద్వినియోగం చేసుకోండి

### మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి



పులివెందుల కదిలించే వార్త/ జులై 31: రైతులు ప్రతి ఒక్కరు రోజును సద్వినియోగం చేసుకోవాలని టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ముద్దనూరు రోడ్డు వైయస్సార్ సర్కిల్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీరామ్ కిసాన్ డ్రోన్స్ ను ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగాఆయన డ్రోన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ కిసాన్ డ్రోన్స్ యజమాని మనోహర్ రైతుల కోసం క్రిమిసంహారక మందులు పిచికారి చేసే డ్రోన్స్, ఎరువులను చల్లే డ్రోన్స్ ను అందుబాటులోకి తెచ్చారన్నారు. ఈ డ్రోన్స్ వలన చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. డ్రోన్స్ తో మందులు పిచికారి చేస్తే క్రిమిసంహారక మందులు ఆదా అవుతాయన్నారు. వర్షాలు పడినప్పుడు మందులు పిచికారి చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉండేదని డ్రోన్స్ రావడంతో ఇప్పుడు చాలా సులభతరమైందన్నారు. వరి పంట, శనిగ పంట, వేరుశనగ పంటకు ఎరువులు చల్లేందుకు పులివెందులకు డ్రోన్లు అందుబాటులోకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్క రైతు ఈ డ్రోన్ ను ఉపయోగించితే ఖర్చు తగ్గిపోవడంతో పాటు, డబ్బులు ఆదా అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబిడ్డ హరి, పఠాన్, మురళి, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాఘవేంద్ర, భాష, రైతులు తదితరులు పాల్గొన్నారు. పివిఎల్

## వైసిపి జడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ వేసిన హేమంత్ రెడ్డి..



పులివెందుల కదిలించే వార్త/ జులై 31: పులివెందుల నియోజకవర్గంలోని తుమ్మలపల్లె చెందిన మహేశ్వర్ రెడ్డి అకాల మరణం తో కొంతకాలంగా జడ్పిటిసి స్థానం ఖాళీగా ఉంది . ఈ జడ్పిటిసి స్థానానికి పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఉప ఎన్నికలను నిర్వహించడానికి నోటిఫికేషన్ విడుదల చేయడంతో వైఎస్ఆర్సిపి అధిష్టానం మరణించిన మహేశ్వర్ రెడ్డి కుమారుడైన జస్వంత్ రెడ్డికి జడ్పిటిసి సీట్ ఇవ్వడం జరిగింది. గురువారం జస్వంత్ రెడ్డి కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి తరపున జడ్పిటిసి అభ్యర్థిగా కడప జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ సీఈవో ఓబులమ్మ కి తన నామినేషన్ పత్రాలను అందించడం జరిగింది.

## ఉప ఎన్నికల జడ్పీటీసీ పోటీకి తెలుగుదేశం పార్టీ సిద్ధం.

### పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ బీటెక్ రవి...




పులివెందుల కదిలించే వార్త/ జులై 31: ఆగస్టులో జరగనున్న జడ్పిటిసి ఉప ఎన్నికల స్థానానికి టిడిపి పార్టీ సిద్ధం అని పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి జిల్లా ఇంచార్జ్ సవిత మరియు కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి తో చర్చించి న తర్వాత తమ పార్టీ తరపున పులివెందుల నియోజకవర్గంలో నిర్వహించనున్న ఉపఎన్నికై న జడ్పిటిసి స్థానానికి తన భార్య ను లేక తన తమ్ముడిని గాని జడ్పిటిసి స్థానానికి నిలబెడుతున్నట్టు ప్రకటించారు. ఎన్నికల్లో తప్పకుండా తామే విజయం సాధిస్తామని ధీమా వ్యక్తపరిచారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..



ఆత్మకూర్/ కదిలించే వార్త/ జులై 31: మండల కేంద్రంలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన వెలిగేటి ఆదిరెడ్డి, పసునూటి మల్లయ్య కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం ఉదయం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్లు ఆలస్యం

### ఎప్పుడు వస్తారో? ఎప్పుడు ఇస్తారో? తెలియదు



ఆత్మకూర్/ కదిలించే వార్త/ జులై 31: మండలంలోని నీరుకుళ్ళ గ్రామంతో పాటు పలు గ్రామాలలో ఆసరా పింఛన్లు ఎప్పుడు ఇస్తారో తెలియక ఉదయం 10 గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వేచి చూసిన రాకపోవడంతో వృద్ధులు వికలాంగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఆధారం లేని వారికి సకాలంలో దక్కాల్సిన ఆసరా పింఛన్ ఆలస్యం అవుతుంది. ప్రతినెల పింఛన్ల పంపిణీలో జాప్యం జరుగుతుండడంతో పింఛన్ దారులు ఆవేదన చెందుతున్నారు. రెండు మూడు నెలలు పాటు లబ్ధిదారులు పింఛన్ సొమ్ముకు నోసుకొని పరిస్థితులు కూడా ఉన్నాయి. నిర్దిష్ట సమయం అంటూ లేకపోవడంతో పింఛన్దారులు అయోమయంలో పడుతున్నారు. ఎప్పుడు ఇస్తారో తెలియని స్థితిలో ఉన్నారు. ఆసరా పింఛన్లు అందజేయడంలో ప్రతిసారి ఇదే పరిస్థితి. ఎందుకు ఆలస్యం చేస్తున్నారని అడిగితే పట్టించుకునే నాధుడే లేరు. అధికారులు స్పందించి సరైన సమయంలో పింఛన్లు అదేవిధంగా చూడాలని పింఛన్ దారులు అధికారులను వేడుకుంటున్నారు.



# బాబు ష్యూరిటీ పచ్చి మోసమే ఎవరూ నమ్మవద్దు

### మాజీ శాసన సభ్యులు గొర్లె కిరణ్ కుమార్



రణస్థలం కదిలించే వార్త/ జులై 31: బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ' కార్యక్రమం రణస్థలం మండలం పాతర్లపల్లి గ్రామంలో ఎచ్చెర్ల మాజీ శాసన సభ్యులు %ం% సమన్వయ కర్త గొర్లె కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ "బాబు ష్యూరిటీ పచ్చి మోసమే ఎవరూ నమ్మవద్దని " ఆయన అన్నారు.కార్యక్రమాలలో భాగంగా...ఎన్నికలు హామీలు అమలు చేయకపోవడం చంద్రబాబు మోసానికి నిదర్శనమని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనంత మోసాలమాయమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన అబద్ధపు హామీలను ఇంటిఇంటికి తీసుకెళ్ళేవిదంగా వైఎస్సార్ సీపీ నాయకులు కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం ఎన్నికలలో ఏవైతే అమలు కాని హామీలు కూటమి ప్రభుత్వం ఇచ్చిందో ఆ హామీలు అమలు అయ్యేవరకు ప్రజల తరుపున పోరాటం చేసేందుకే గడప గడపకి ఈ కార్యక్రమం తీసుకువెళ్లటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపిలు రాయపురెడ్డి బుజంగరావు,మైలపల్లి కామరాజు,జిల్లా రైతు విభాగం అధ్యక్షులు గొర్లె అప్పల నాయుడు,వైసీపీ రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి పిన్నింటి సత్యం నాయుడు ,ఎచ్చెర్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గురాన తిరుమల మానస,ఎచ్చెర్ల నియోజకవర్గ బి సి సెల్ అధ్యక్షులు మజ్జి రమేష్,ఎచ్చెర్ల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దన్నాన హరి,ఎచ్చెర్ల నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షులు బాకి సూర్యనారాయణ రెడ్డి,ఎచ్చెర్ల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు ముద్దాడ రాజశేఖర్,వైఎస్ఆర్ టి.యు.సి అధ్యక్షులు డొప్ప రాము,ఎచ్చెర్ల నియోజకవర్గ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు మహంతి రామ సత్యం,ఎచ్చెర్ల నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు నేతల కృష్ణ,సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రెడ్డి విశ్వేశ్వర రావు,సర్పంచ్లు గొర్లె రాధాకృష్ణ, మీసాల రామారావు, ఎంపిటీసులు కరిమజ్జి రమణ,పతివాడ సత్యం,సుంకర కిషోర్ కుమార్,ఉప్పాడ అప్పన్న, సర్పంచ్లు గొర్లె అప్పల నర్సు నాయుడు,పిల్ల తాత,బవిరి రమణ, మాగుపల్లి రాముడు,చీకటి ఎర్రయ్య,అల్లిపల్లి అప్పన్న,స్టూడెంట్ వింగ్ యూత్ అధ్యక్షులు చందక రమణ,మండల ఎగ్జిక్యూటివ్ మెంబెర్లు టేకు బ్రహ్మాజీ,మహంతి అప్పల నాయుడు,జోగ శ్రీనివాస యాదవ్,గొర్లె రాము నాయుడు,సర్పంచ్ ప్రతినిధి పిశిని లక్ష్మణ రావు,ఉప సర్పంచ్ దన్నాన సీతారాం,జగ్గూరోతు అప్పల నాయుడు,బి సి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పిల్ల ఆనందపాత్రో,మాజీ పిఎసిఎస్ చైర్మన్ గొర్లె తిరుపతి నాయుడు, మాజీ ఎంపిటీసి కెల్ల రామకృష్ణ,మైలపల్లి వెంకటేష్,బొంతు జగన్నాధం,మాజీ సర్పంచ్ కలిశెట్టి కన్నం నాయుడు, నాయకులు మహంతి వెంకటప్పల నాయుడు,గొర్లె రమణ,పిన్నింటి శ్రీచరణ్,జగ్గూరోతు రామకృష్ణ,గొర్లె సీతారాం,గొర్లె శ్రీనివాసరావు,దన్నాన శ్రీను,సెగిలాడ శ్రీను,దన్నాన లక్ష్మ నాయుడు,పిల్ల చంద్ర శేఖర్,పిల్ల తమ్మి నాయుడు,కిల్లారి వాసు,దన్నాన అప్పల నాయుడు,మీసాల సూర్యారావు, దన్నాన వాసు,బొంతు రమణ,మహంతి సత్యనారాయణ, గడి రమణ,పిల్ల రామకృష్ణ, గడి బాబురావు,పిల్ల అప్పల రాజు,బొంతు నరసింహ మూర్తి, అసిరయ్య,పాల రాము,నిద్రంగి సత్యం,లంకలపల్లి శంకర్,చౌదరి రాము,దోని అప్పన్న,రాజాపంతుల సాయి,రాజాపంతుల పవన్,కెల్ల కోటి,బొంతు సూరి,బాకి అర్జున రెడ్డి,వార్డు మెంబర్ కరిమజ్జి నాగభూషన్,లుకలాపు దుర్గారావు,కెల్ల రమణ, సర్పంచ్లు, ఎంపిటీసులు, అనుబంద సంఘ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్ ప్రారంభించిన వైయస్ మధు- వైకాపా నాయకులు



పులివెందుల కదిలించే వార్త/ జులై 31: పులివెందులలో కడప రోడ్డు నరసారెడ్డి, వైయస్ భాస్కర్ రెడ్డి పెట్రోల్ బంక్ సమీపాన వసుంధర ట్రైడ్ ఫేర్ ఎగ్జిబిషన్ గురువారం వైసిపి తొండూరు మండల ఇంచార్జి వైయస్ మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ముందుగా ఎగ్జిబిషన్ ఓనర్ మల్లికార్జున ఎగ్జిబిషన్ సిబ్బందితో కలిసి వైయస్ మధుసూదన్ రెడ్డికి ఘన స్వాగతం పలికి దుశాల్వాతో సత్కరించి బాణా సంచలతో స్వాగతం పలికారు. వాటిలో భాగంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ చేతుల మీదుగా పెద్ద జాయింట్ వీలు ఉయ్యాల ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓ.రసూల్ చేతుల మీదుగా డ్రాగన్ ట్రైన్ ప్రారంభోత్సవం జరిగింది. పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర చేతుల మీదుగా బ్రేక్ డాన్స్ ఉయ్యాల ప్రారంభోత్సవం జరిగింది మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్ చేతుల మీదుగా టైటానిక్ కొలంబస్ ప్రారంభోత్సవం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎగ్జిబిషన్ వచ్చు ప్రజలకు పిల్లలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు పాటించి, ఎగ్జిబిషన్ జరిపినన్ని రోజులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎగ్జిబిషన్ సిబ్బంది ప్రత్యేక తర్వాత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లాహ్ వైసిపి పట్టణ మైనార్టీ అధ్యక్షులు షబ్బీర్ కౌన్సిలర్లు పురుషోత్తం ఖాదర్ కో ఆప్షన్ నెంబర్ చంద్రమౌళి ఎగ్జిబిషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అత్యాధునిక పద్ధతిలో వర్ష హాస్పిటల్

### డాక్టర్ శ్రీనివాసులు




కడప కదిలించే వార్త/ జులై 31: కడప నగరం నాగరాజ్ పేట శ్రీదేవి స్కానింగ్ సెంటర్ లో అత్యాధునిక అధునాతన పద్ధతిలో నూతనంగా నిర్మించిన వర్ష హాస్పిటల్ గురువారం పూజా కార్యక్రమాలతో డాక్టర్ శ్రీనివాసులు సతీ సమేతంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చిన్నపిల్లలకు సంబంధించిన అన్ని రకముల వ్యాధులు చికిత్స చేయబడినన్నారు. పురిటి బిడ్డలు నుండి 12 సంవత్సరం లోపల వరకు అన్ని రకముల వ్యాధులకు చికిత్స చేయకూడదని తెలిపారు. అత్యాధునిక పరికరాలతో ఆపరేషన్ థియేటర్ అందుబాటులో ఉందని చెప్పారు అత్యవసర కేసులను 24 గంటలు చికిత్స అందిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## వంశపార్య పర్యవ వస్తున్న ఆస్తులను ఇవ్వకుండా మోసం చేస్తున్నారు

### బాధితుడు మీసాల మనోహర్ ఆవేదన

కడప కదిలించే వార్త/ జులై 31: నగరంలోని పాతగడప మామిడి వీధిలో తమ పూర్వీకుల ఇంటి స్థలంలో తనకు తెలియకుండా నా అన్న, ఆయన కుమారులు ఇల్లు కట్టుకుని అనుభవిస్తు ఉన్నారని, తనకు రావాల్సిన ఆస్తిని ఇవ్వకుండా మోసం చేశారని బాధితుడు మీసాల మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తల్లిదండ్రుల ఆస్తులను తనకు దక్కకుండా అక్రమంగా మాయన్న, ఆయన కుమారులు దోచుకున్నారని చెప్పారు. పొలములో కూడా భాగం ఇవ్వకుండా ఆన్లైన్ చేర్చుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి తనకు రావలసిన ఆస్తులను ఇప్పించాలని వేడుకున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే (వైవిఆర్)



పామిడి కదిలించే వార్త/ జులై 31: పామిడి పట్టణ నగరపంచాయతీ పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన వైసిపి ప్రధాన కార్యదర్శి ఖాసీం ఆహ్వానం మేరకు ఆయన కుమారుడి పెళ్లి వేడుకలలో మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి మరియు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నకేశవ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం వారు నూతన వధూ వరువులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు శ్రేణులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 7వ తేదీ వరకు హజ్ యాత్రకు దరఖాస్తు గడువు పెంపు

### రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ భాషా



పులివెందులకదిలించే వార్త/ జులై 31: ఆగస్టు 7వ తేదీ వరకు హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించినట్లు రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇక హజ్ యాత్రకు వెళ్లాలనుకునేవారు విజయవాడ ఎంబార్కేషన్ సెంటర్ ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్కు వెళ్లే యాత్రికులకు కూటమి ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సాయాన్ని అందజేస్తుందని గుర్తు చేశారు. ముస్లిం, మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.

## ఎస్సీ హాస్టల్ ను సందర్శించిన

### వైఎస్సార్ పార్టీవిధ్యార్థి విబాగం రాష్ట్రప్రదానకార్యదర్శి వంశీయాదవ్





పామిడి కదిలించే వార్త/ జులై 31: టిఫిన్ గానీ భోజనం గానీ విద్యార్థులు అడిగినంత వారి కడుపు నిండినంత వడ్డించాలని వైయస్సార్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మరియు గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హాస్టల్లో బాట కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు.నాల్గవ రోజు హాస్టల్ బాట కార్యక్రమంలో భాగంగా పామిడి పట్టణంలోని ఎస్సీ బాలుర హాస్టల్ ని వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు సందర్శించడంజరిగింది.వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశి యాదవ్ మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గంలో పామిడి పట్టణం లోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ ని సందర్శించి సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులు మాట్లాడుతూ టిఫిన్ గానీ భోజనం గానీ మేము అడిగినంత కాకుండా వారు పెట్టినంత తినమని వార్డెన్, మరియు వంట మనుషులు అంటున్నారని విద్యార్థులు వాపోయారు. దుప్పట్లు, దోమతెరలు, ట్రంకు పెట్టెలు, బ్యాగులు,యూనిఫామ్ రెండు నెలలు గడుస్తున్నా ఇవ్వలేదని విద్యార్థులు ఆయనతో వాపోయారు. నాసిరకం ఉప్మా, నీళ్ల చట్నీ పెడుతున్నారని విద్యార్థులు మొరపెట్టుకున్నారు.ఈ విషయాలన్నిటిపై వార్డెన్ ను ప్రశ్నించగా విద్యార్థులకు ఇస్తున్నటువంటి మేస్ చార్జీలు సరిపోవట్లేదని వార్డెన్ చెప్పడం జరిగింది. మేస్ చార్జీలు మరియు అదేవిధంగా విద్యార్థులకు కాస్మోట్ చార్జీలు కూడా పెంచి విద్యార్థులకు నాణ్యమైన తగినంత భోజనం కడుపు నిండా పెట్టి వారికి ఏ కష్టం రాకుండా చూసుకోవాలని వైయస్సార్ విద్యార్థి విభాగంగా మేము ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు జిలాన్, ఉపాధ్యక్షులు రమేష్,యువజన విభాగం పట్టణ అధ్యక్షులు వినోద్,నాయకులు దినేష్ శివ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెనిద్ర కార్యక్రమాలతో గ్రామాలలో సమస్యలు తలెత్తకుండా ప్రజల్ని చైతన్యం చేయండి

### జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్

జిల్లా వ్యాప్తంగా పలు సమస్యాత్మక గ్రామాలలో నిన్న రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాలు




అనంతపురం కదిలించే వార్త/ జులై 31: సమస్యాత్మక గ్రామాలలో పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా మరియు అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్లకుండా ప్రజల్ని చైతన్యం చేయాలని జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశించారు. ఆయా గ్రామాల ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై గ్రామంలోని సమస్యల గురించి అడిగి తెలుసుకుంటూనే ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల గురించి వాటి బారిన పడకుండా ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలి తదితర విషయాల గురించి అవగాహన చేయాలన్నారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో నిన్న రాత్రి జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమాలు ఆయా పోలీసులు నిర్వహించారు.

### ప్రజలకు పోలీసులు చేసిన సూచనలు, అవగాహనలు



మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, ఇసుక అక్రమ రవాణ, గంజాయి అక్రమ రవాణా %ం% విక్రయాలు, వినియోగం, అక్రమ మద్యం, నాటు సారాల జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోకండి. వీటి కట్టడి కోసం చట్టం గట్టిగా పని చేస్తుందని ప్రజలకు సూచించారు ప్రస్తుత పరిస్థితులలో సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి వాటి బారిన పడకుండా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా వ్యవహరించాలి అనే విషయాలను గురించి ప్రజలకు వివరించారు. రోడ్డు ప్రమాదాలు బారిన పడకుండా ఉండడానికి పాటించవలసిన రోడ్డు భద్రత నియమాల గురించి... హెల్మెట్, సీట్ బెల్ట్ లు ధరించడం వలన కలిగే ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారులకు అండగా పోలీసు శాఖ ఉంటుంది. ఎవ్వరైనా వారిపట్ల అసభ్యకరంగా వ్యవహరించినా, వెంటపడి వేధించినా, నేరాలకు పాల్పడినా చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్ట విరుద్ధం. మద్యం మత్తులో వారు ఏదైనా నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుంది కనుక శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని నేరాలను కట్టడి చేసే ఉద్దేశంతో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే స్థానిక పోలీస్ అధికారులకు (లేదా) డయల్ 100, 112 నంబర్లకు కాల్ చేసి అందించాలని... సమాచారం పంపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పదవీ విరమణ చేసిన అనంతపురం నాల్గవ పట్టణ ఎస్సై కు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సన్మానం



అనంతపురంకదిలించే వార్త/ జులై 31: అనంతపురం నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సై అల్లాబకాష్ కు జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా ఈరోజు సన్మానం చేశారు. పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. పోలీసుశాఖలో 1984 సం. అడుగుపెట్టి కానిస్టేబుల్ నుండీ ఎస్సై వరకు అల్లాబకాష్ చేసిన సేవలను ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా పోలీసుశాఖకు సేవలు అందించిన అల్లా బకాష్ శేషజీవితం సుఖమయంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించిన జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్ మరియు రిటైర్డ్ అయిన ఎస్సై అల్లాబకాష్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి

తిరుపతి **కదిలించే వార్త/ జులై 31:** తిరుమలలో వెలసిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి మంచి వర్షాలు కురిసి శింగనమల నియోజకవర్గ రైతుల పుష్కలంగా పంటలు పండించుకునేలా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు.

# వాంకిడి మండలం చిచ్చుపల్లి ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలో పదవీ విరమణ పొందిన గోరేకర్ శంకర్

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి తెలంగాణా ప్రతినిధి డా. సాప పండరి



కడప/కొమరం భీం **కదిలించే వార్త/ జులై 31:** ఆసిఫాబాద్ జిల్లాలోని కొమరం భీం, వాంకిడి మండలంలోని చిచ్చుపల్లి ఎం. పి. పి. ఎస్. పాఠశాలలో గోరెకర్ శంకర్ గురువారం పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమానికి సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ ఛైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల ప్రకారం విశిష్ట అతిథిగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు విభాగం చైర్మన్ డాక్టర్ సాప పండరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాంకిడి మండలం, చిచ్చుపల్లి గ్రామంలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ,ఈ రోజు పదవి విరమణ పొందడం ఎంతో విచారకరమని, ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూనే, సామాజిక సేవలో ముందున్న వ్యక్తి గోరేకర్ శంకర్ గారు అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఏనలేని కృషి చేశారని కొనియాడారు. ఎంతో కష్టపడి 1986 సంవత్సరంలో ఉపాధ్యాయ వృత్తిలో చేరి మీ సుదీర్ఘ ప్రయాణంలో ఎంతో మంది విద్యార్థులకు ఉన్నత శిఖరాలకు చేర్చిన మహనీయుడని, పేద పిల్లలకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, పెన్నులు తన సొంత డబ్బులతో అందించిన మహనీయుడు అని కొనియాడారు. ఆధ్యాత్మిక మందిరాలకు వారి వంతుగా ఆర్థిక సహకారాన్ని అందించడం, ఇలా వారి సేవలను మాటల రూపంలో వర్ణించలేమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు “మత్తు పదార్థాలకు యువత జీవితం చిత్తు “ అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ సాప పండరి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శివచరణ్ మాట్లాడుతూ ఏస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి. రాష్ట్ర ప్రతినిధులు డాక్టర్ సాప పండరి మా మండలంకు రావడం, యువతకు వ్యసనాలపై అవగాహన కల్పించడం, బహుమతులు అందించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాంకిడి ప్రధానోపాధ్యాయులు నటరాజ్, చిచ్చుపల్లి ఏం.పి.పి.ఏస్ ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు గోరేకర్ జయరాం, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరచేతిలో సూర్యకిరణాలని ఆపగలుగుతామా ...

## అలా జగన్మోహన్ రెడ్డి రాకను కూడా ఎవరూ ఆపలేరు ...

## వైసిపి ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీ వింగ్ అధికార ప్రతినిధి షేక్ గౌస్ బాషా (చాక్లెట్)



కడప **కదిలించే వార్త/ జులై 31:** వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోసం వస్తున్న ప్రజలపై పోలీసులు ఎన్ని ఆంక్షలు పెట్టినా,కేసులు పెట్టిన ప్రజలు ప్రాణం ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నారని వైసిపి ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనార్టీ వింగ్ అధికార ప్రతినిధి షేక్ గౌస్ భాష అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రాకతో నెల్లూరు నగరం.రోడ్లన్నీ ప్రజలతో ప్రతి మలుపులోనూ ఒకే నినాదం – జగనన్న! జగనన్న అని హోరెత్తించారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వేసిన ఆంక్షలు, పోలీసు బెదిరింపులు, ప్రజలను అణగదొక్కే ప్రయత్నాలన్నీ. జగన్ ఒకసారి చూద్దామని, ఆయనకి నిలబడాలని వేలాదిగా జనం తరలివచ్చారు. ప్రజల ఈ ఆదరణ మరోసారి నిరూపించింది – ప్రజల జగన్ స్థానం మరెవ్వరం దక్కించలేరు. ఎన్ని అవంతరాలు సృష్టించిన జగన్ సైన్యాన్ని గౌస్ బాషా ఆపలేరన్నారు. రోడ్లన్నీ తవ్వి ప్రజలను ఎన్ని అవంతరాలు సృష్టించిన, ఆంక్షలు జగన్ కోసం జనం పరితపించి జై జగన్ నినాదాలతో స్వాగతం స్వాగతం స్వాగతం స్వాగతం కూటమి ప్రభుత్వం ఇటువంటి అరాచకాలు ఎన్ని సృష్టించిన జగన్మోహన్ రెడ్డి కి మేలే జరుగుతుందని, అలాగే ఆంధ్ర ప్రదేశ్ ప్రజలంతా జగన్ వైపే జై జగన్ జై జగన్ ప్రజలు అభిమానులు హోరెత్తించారు.

# మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం రాజీ పడదు..

## మహిళల రక్షణకు ఇదొక శక్తివంతమైన కేంద్రం..



ఆత్మకూరు/ **కదిలించే వార్త/ జులై 31:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 6వ డివిజన్ లష్కర్ బజార్ లో నిర్మాణం నిర్మాణం చేసిన సఖి కేంద్రం (సాక్షి వన్ స్టాప్ సెంటర్)ని ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేసి,ప్రారంభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు ,నగర మేయర్ గుండు సుధారాణి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం సఖి కేంద్రాల ఏర్పాటును చేపట్టింది. ఇక్కడ మహిళలకు మానసిక, శారీరక, న్యాయ సహాయం ఒకే చోట అందించబడుతుంది. మహిళల హక్కులను కాపాడటానికి ఇది శక్తివంతమైన వేదిక అవుతుంది అని అన్నారు.మహిళలు సఖి కేంద్రాన్ని ధైర్యంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం చివర్లో కేంద్రంలోని సదుపాయాలను పరిశీలించిన ఎమ్మెల్యే, సిబ్బందిని అభినందించారు.మహిళల కు పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడంలో రాజీ పడదని పేర్కొన్నారు.హనుమకొండ జిల్లా కేంద్రంలో అన్ని విధాలుగా అనుకూల వాతావరణంలో ఏర్పాటు చేయడం శు భపరిణామం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కందుల దుర్గేష్ ని స్వాగతం పలికిన

## జనసేన పార్టీ కడప సమన్వయ కర్త జివి రమణ



కడప **కదిలించే వార్త/ జులై 31:** కడప జిల్లా పర్యటన భాగంగా జమ్మలమడుగు నియోజకవర్గం గండికోట పర్యాటక కేంద్రం పరిశీలన ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కందుల దుర్గేష్ ని జనసేన పార్టీ కడప సమన్వయకర్త జి వి. రమణ కడప విమాన కేంద్రం లో కలిసి శాలువ గజమాలతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన వెంట జమ్మలమడుగు గండికోట పర్యటించి పార్టీ స్థితిగతులను, గండి కోట అభివృద్ధి గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కడప జనసేన పార్లమెంట్ అధ్యక్షుడు తాతంశెట్టి నాగేంద్ర, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణ తో జి వి రమణ పాల్గొని సత్కరించారు.

# భగవాన్ శ్రీ సత్య సాయి బాబా సేవ స్ఫూర్తితో

## పుట్టపర్తి అభివృద్ధికి ముందుకు వచ్చిన జాయ్ లుక్కాస్ జ్యూవెలరీ కంపెనీ సహకారం అభినందనీయం.

## పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి: **కదిలించే వార్త/ జులై 31:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆశీస్సులతో పుట్టపర్తి అభివృద్ధికి తగిన ఆర్థిక సహాయాన్ని అందించిన జాయ్ లూకాస్ కంపెనీ ప్రతినిధులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి లో ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 100వ జయంతోత్సవాల సందర్భంగా పుట్టపర్తి అభివృద్ధికి మేము సైతం అంటూ జాయ్ లుక్కాస్ కంపెనీ ముందుకు వచ్చి కోటి 20 లక్షలతో పుడా అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావడం ఎంతో అభినందించినదగ్గ విషయమని వారు ప్రత్యేకంగా ఆ సంస్థ ప్రతినిధులను కొనియాడారు . పుట్టపర్తి లో చిల్డ్రన్స్ పార్కు, పార్కు అభివృద్ధికి ప్రభుత్వం తరపున కంపెనీ ప్రతినిధులకు అంగీకార పత్రాన్ని జిల్లా కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా ఎమ్మెల్యే పల్లి సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కంపెనీ ప్రతినిధులకు అందజేశారు.

# రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు “అనంత కృతజ్ఞత” ఆత్మీయ సత్కారం...





అనంతపురం **కదిలించే వార్త/ జులై 31:** ప్రభుత్వ సర్వీస్ కాలంలో దశాబ్దాల కాలంగా విశిష్ట సేవలు అందించి నేడు పదవి విరమణ చేసిన వివిధప్రభుత్వ ఉద్యోగులకుఆత్మీయ సన్మాన సభా కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ పాల్గొన్నారు. ఈసందర్భంగాపదవివిరమణ చేసినఉద్యోగులకుతొలుత ఇన్చార్జి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూపదవి విరమణ చేసిన ప్రతి ఉద్యోగి తమ భావి జీవితం ఆనందంగా గడపాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా వివిధ శాఖల్లో ప్రభుత్వవిధులు నిర్వర్తించి ఈ రోజు పదవి విరమణ పొందిన 15 మంది ఉద్యోగస్తుల సేవలను గుర్తించి ఒక మంచి వాతావరణం లో జిల్లాప్రభుత్వ యంత్రాంగం తరపున ఆత్మీయ సత్కారం కార్యక్రమం నిర్వహించడంఎంతో హర్షణీయం అని అన్నారు. ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి గా ఉంటుందని తెలిపారు. పదవి విరమణ తర్వాత ఉన్న శేష జీవితాన్ని తమకుటుంబ సభ్యులమధ్యనసుఖసంతోషాలతో గడపాలని సూచించారు. అలాగే పదవి విరమణఅనంతరం సమాజసేవకు దోహదపడాలని ఆకాంక్షించారు. ప్రస్తుత ఉద్యోగులకు పదవి విరమణ ప్రయోజనాలు పొందేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. సుదీర్ఘ కాలం పాటు ఎంతో అంకితభావంతోఆయాప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు సేవలు అందించి ప్రభుత్వ యంత్రాంగంచే పట్టిన కార్యక్రమాల్లో తమవంతుగావిధులతో భాగస్వాములై శ్రమించి ఆ కార్యక్రమాలన్నీ విజయవంతం చేయుటకు కృషి చేసి నందుకు ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగావారికి కృతజ్ఞతలు తెలిపారు. డి ఆర్ ఓ మరియు అసిస్టెంట్ కలెక్టర్ కూడా రిటైర్డ్ ఉద్యోగుల సేవల గురించి మాట్లాడారు. భవిష్యత్ కాలంలో ఆయురారోగ్యాలతో తమ ఆశయాలను లక్ష్యాలను నెరవేర్చుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఆ తర్వాత పలువురు పదవి విరమణ చేసిన ఉద్యోగులు మాట్లాడుతూ తమ వృత్తి ధర్మంలో చేసిన సేవలను గుర్తించి ఈరోజు గౌరవ ప్రదంగా ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొనడంఎంతోసంతృప్తినిచ్చిఆనందంగా ఉందని తమ





భావాలనువ్యక్తంచేసిజిల్లా యంత్రాంగంనకుధన్యవాదాలు తెలిపారు. అనంతరం పదవి విరమణ చేసినఉద్యోగులనుఅభినందిస్తూ వారికి శాలువాలు కప్పి మెమెంటోజ్ఞాపికతో పాటు మొక్కను అందజేసి వాటిని సంరక్షించాలని తెలిపారు. అలాగే పదవి విరమణ చేసిన ఆయా కుటుంబాలతో ఫోటో సెషన్స్ కార్యక్రమం జరిగింది. చివరిగా జిల్లాను హరిత అనంత గా తీర్చి దిద్దేందుకు తమవంతుగా కృషిమని కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మలోలా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్, కలెక్టరేట్ ఏ.ఓ. అలెగ్జాండర్ వివిధ శాఖల అధికారులు పదవి విరమణ చేస్తున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు మరియు వారి శ్రేయోభిలాషులు,మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం మరో హామీ నెరవేరుస్తున్నారు..

## ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పథకం అమలుపై

## ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం

## సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన రాష్ట్రానికి ఎంతో మేలు చేయనుంది

## ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబే

## ఒక బ్రాండ్ అన్న దగ్గుపాటి

అనంతపురం అర్బన్,**కదిలించే వార్త/ జులై 31:** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మరో కీలకమైన హామీని నెరవేర్చబోతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆగస్టు 2వ తేదీ నుంచి అమలు చేస్తుండటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల కష్టాలు ఏంటో తెలుసన్నారు. ఇప్పటికే వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఎన్నో రకాల కార్యక్రమాలు చేపట్టారన్నారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన వాటిని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు చెల్లించారన్నారు. ఇప్పుడు ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా దాదాపు 46 లక్షల మంది రైతులకు సంవత్సరానికి 20000 రూపాయలు గాను మొదటి విడతగా వారి అకౌంట్లో 7 వేల



రూపాయలు నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ నడుస్తున్న నేపథ్యంలో రైతులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడులకు ధన్యవాదాలు తెలియజేశారు.

**సింగపూర్ పర్యటన విజయవంతం పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం :**


– బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌లో భాగంగా రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతం పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. జులై 26వ తేదీన సింగపూర్‌కు సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణతో పాటు పలువురు ఉన్నతాధికారులు సింగపూర్ పర్యటనకు వెళ్లారు. సింగపూర్ దేశాధ్యక్షుడితో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. అలాగే పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో ఆయన ప్రతినిధి బృందం వరుసగా సమావేశాలు నిర్వహించి ఏపీని ప్రమోట్ చేశారని అన్నారు. ఆ క్రమంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను వారికి సీఎం చంద్రబాబు ఉదాహరణగా వివరించి పెట్టుబడిదారులను ఆకర్షించారన్నారు. ఈ పర్యటన వలన ఏపీలో ఉన్న వనరుల గురించి సింగపూర్ ప్రతినిధులకు అర్థమయ్యేలా చేసిందన్నారు. కచ్చితంగా ఇక్కడ పెట్టుబడులు పెడితే ప్రభుత్వ సహకారం ఎలా ఉంటుందన్నది కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారన్నారు. ఈ పర్యటన నేపథ్యంలో ఏపీకి భారీగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీకి ఒక బ్రాండ్ అని.. మంత్రి నారా లోకేష్ కూడా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో విశేషంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

## – : ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అనంతపురం, కలెక్టరేట్, **కదిలించే వార్త/ జులై 31:** అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం అన్నదాత సుఖీభవ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. – అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు. – వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవం చేపట్టడం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని, ఈ కార్యక్రమ నిర్వహణ కోసం సన్నద్ధం కావాలన్నారు. ఆగస్టు 2వ తేదీన ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ కింద 2,80,418 మంది రైతులు అర్హత కలిగి ఉండగా, అందులో ఇప్పటివరకు 2,74,210 మంది రైతుల ఈకేవైసి పూర్తి చేయడం జరగగా, 5,579 మంది ఈకేవైసి రిజెక్ట్ కావడం జరగగా, 629 మంది ఈకేవైసి పెండింగ్ ఉందని, ఈకేవైసి ప్రక్రియను వెంటనే





పూర్తి చేయాలని ఆదేశించారు. అన్నదత సుఖీభవ– పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం ప్రకటించిందని, ఇందులో కేంద్రం ఇచ్చే 6 వేల సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో 14 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వనుందన్నారు. ఈ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుందని, మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000... కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్ట్ 2న విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలని, ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు. అన్ని సచివాలయాల స్థాయిలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో అన్నదత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతుల జాబితా ప్రదర్శించాలని, ప్రతి రైతుకు లింక్ షేర్ చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ పోర్టల్, “మన మిత్ర” వాట్సాప్ గవర్నెన్స్‌లోని “మీ స్థితిని తెలుసుకోండి” ఎంపిక ద్వారా రైతులు అర్హత మరియు అనర్హత కారణాలను తనిఖీ చేయవచ్చన్నారు. ఎన్పిసిఐ లింక్ ఇనాక్టివ్ ఉన్న వారు యాక్టివ్ చేసుకోవాలని, ఆధార్ ను బ్యాంకు అకౌంట్ కు జత చేసుకోవాలని, ఈ ప్రక్రియ పెండింగ్ పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు. – ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీపీఓ ఆశోక్ కుమార్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రి కడప రోడ్డులో 74వ వాల్మీకి యాత్ర ఘనంగా


## వాల్మీకి సేవాదళ్ సంగం, పార్లమెంటు అధ్యక్షుడు, బుల్లెట్ లింగమయ్య, నేతృత్వంలో భక్తిశ్రద్ధలతో నిర్వహణ




తాడిపత్రి, **కదిలించే వార్త/ జులై 31:** తాడిపత్రి మండల పరిధిలోని పట్టణంలోని కడప రోడ్డులో 74వ వాల్మీకి యాత్రను వాల్మీకి సేవాదళ్ ఘనంగా నిర్వహించింది. వాల్మీకి మహర్షి ఆశయాలను సమాజంలో వ్యాపింపజేసే లక్ష్యంతో ప్రతి యాత్రా సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటున్న ఈ కార్యక్రమం ఈసారి కూడా విశేషంగా ఆకట్టుకుంది. ఈ యాత్రను వాల్మీకి సేవాదళ్ పార్లమెంటు అధ్యక్షుడు శ్రీ బుల్లెట్ లింగమయ్య పూజలతో ప్రారంభించారు అనంతరం భక్తులతో కలిసి ఊరేగింపు నిర్వహించి, వాల్మీకి మహర్షి చిత్రపటానికి పుష్పాంజలులు సమర్పించారు. యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో పుష్ప. నారాయణ రెడ్డి (తాడిపత్రి టౌన్ వాల్మీకి సేవాదళ్ అధ్యక్షుడు), చిన్న వాల్మీకి సేవాదళ్ సహాయ కార్యదర్శి బోడాయిపల్లి ఆది, తాడిపత్రి ఎస్సీ, ఎస్టీ విభాగ కార్యదర్శి గంగరాజు, వాల్మీకి సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యాత్రలో పాల్గొన్న భక్తులు పాదయాత్రగా నినాదాలతో ముందుకు సాగుతూ వాల్మీకి మహర్షికి తమ భక్తి వ్యక్తం చేశారు. స్థానికులు, మహిళలు, యువత పెద్దఎత్తున పాల్గొనడంతో కడప రోడ్డులో ఈ యాత్ర వేడుక వాతావరణాన్ని సంతరించుకుంది. పలువురు యువ సేవాదళ్ సభ్యులు స్వచ్ఛందంగా సేవలందించగా, భక్తులకు నీటిపానీయాలు, మౌలిక సదుపాయాలు అందించడంలో ముందుండారు. ఈ సందర్భంగా బుల్లెట్ లింగమయ్య మాట్లాడుతూ, వాల్మీకి మహర్షి ఆశయాలను పాఠశాల విద్యార్థుల నుంచి ప్రతి ఇంటికీ చేర్చడమే మా లక్ష్యం. ప్రతి వారం వాల్మీకి యాత్ర ద్వారా యువతకు దారినిర్దేశం జరుగుతోంది” అని తెలిపారు. విదేశీ సంస్కృతుల ప్రభావంలో విలువలు మరుగున పడుతున్న సమయంలో వాల్మీకి వంటి ఋషుల ఆశయాలను గుర్తు చేస్తూ, సమాజాన్ని మేల్కొలిపేలా ఈ యాత్రలు సాగుతున్నాయని పేర్కొన్నారు.

# పీ4 కార్యక్రమం కింద మార్గదర్శుల గుర్తింపులో పురోగతి తీసుకువస్తాం

## : ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం,**కదిలించే వార్త/ జులై 31:** ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం అన్నదాత సుఖీభవ కార్యక్రమంపై సూచనలు, స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా అవగాహన, గంజాయి, డ్రగ్స్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్ కార్యక్రమం కింద మార్గదర్శుల గుర్తింపులో పురోగతి తీసుకువస్తామన్నారు. జిల్లాలో మార్గదర్శుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. సానుకూల ప్రజా అవగాహన కింద నగరంలో శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి చెత్త సేకరణ, వాహనాల తరలింపు, ఇతర అంశాలపై శ్రద్ధ పెట్టడం జరిగిందని తెలిపారు. ఇంతకుముందుకంటే శానిటేషన్ కార్యక్రమంలో మరింత పురోగతి తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ ఆశోక్ కుమార్, డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, హెచ్.ఎన్.ఎస్.ఎస్ ఎస్ఈ రాజాస్వరూప్ కుమార్, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రసాయనాల ప్రభావంతో పెరుగుతున్న క్యాన్సర్లు

అంతర్జాతీయ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం
అనంతపురం నుంచి ఒక హెచ్చరిక
డా. యశో వర్ధన్ మంగిసెట్టి
కన్సల్టెంట్ క్లినికల్, ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ %ద
అలర్జీ స్పెషలిస్ట్ కిమ్స్ సవేరా, అనంతపురం



అనంతపురం వైద్యం, **కదిలించే వార్త/ జులై 31:** ప్రతి ఏడాది ఆగస్టు 1న మనం అంతర్జాతీయ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం నిర్వహించుకుంటాం. ఇది ఊపిరితిత్తుల సమస్య మాత్రమే కాదు, ఇది ప్రాణాలు, కుటుంబాల, భవిష్యత్తుల సమస్య. ఈ సంవత్సరం థీమ్ %-% "యునైటెడ్ బై యూనిక్". ప్రతి రోగి ప్రయాణం ప్రత్యేకమైనదే అయినా, మేమంతా ఆశతో, సహాయంతో, చర్యతో ఏకమై ఉన్నాము అన్న భావనను గుర్తు చేస్తుంది. ఇది అనంతపురం ప్రజలకు ఎందుకు ముఖ్యమైంది? ఊపిరితిత్తుల క్యాన్సర్ అనేది పెద్ద నగరాల్లో మాత్రమే ఉన్న సమస్య కాదని మనం అర్థం చేసుకోవాలి. ఇక్కడ మన ప్రాంతంలో కూడా కేసులు పెరుగుతున్నాయి. పంట మందుల వాసనలకు గురైన రైతులు, దుమ్ము మరియు ఆస్బెస్టాస్ పట్ల బాధితులైన కార్మికులు, అలాగే ఇంట్లో కట్టెలు పెట్టి వంట చేస్తున్న మహిళలు కూడా ప్రమాదంలో ఉన్నారు. ఇది పొగతాగేవారికే వస్తుంది అనే అపోహ పొరపాటు. కొన్ని అపోహలను తుడిచేయాలి: అపోహ: ఊపిరితిత్తుల క్యాన్సర్ పొగతాగేవారికే వస్తుంది నిజం: కాలుష్యం, పాసివ్ స్మోక్, కెమికల్స్ వంటి వాటికి గురైన నాన్-స్మోకర్స్‌కు కూడా రావచ్చు. అపోహ: క్యాన్సర్ అంటే మరణమే నిజం: ప్రారంభంలో గుర్తిస్తే చికిత్స చేయగలిగే వ్యాధి. ఈ రోజుల్లో ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ డ్రగ్స్ వంటివి జీవించడానికి కొత్త అవకాశాలు ఇస్తున్నాయి. అపోహ: ఊపిరితిత్తుల క్యాన్సర్ తేలికగా లక్షణాలు చూపిస్తుంది నిజం: చాలా సందర్భాల్లో మౌనంగా ఉంటుంది. నిత్యమైన దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, బరువు తగ్గడం వంటివి ఎప్పటికీ అలక్ష్యం చేయకూడదు. చిన్న పట్టణాల్లో కూడి కొత్త ఆశలు ఈ రోజుల్లో మన అనంతపురంలో కూడా ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయి. సిటి స్కాన్లు, బ్రోన్కోస్కోపీ, ఈబస్ , బయాప్సీ వంటివి మరింత ఖచ్చితంగా డయాగ్నోసిస్ చేసేలా సహాయపడుతున్నాయి. చికిత్సలు ఇప్పుడు జన్యుపరమైన సమాచారం ఆధారంగా వ్యక్తిగతంగా ఇవ్వబడుతున్నాయి. నిరోధమే రక్షణ పొగ తాగే అన్ని రూపాలనూ (సిగరెట్లు, బీడీలు, హుక్కా, పానపోగు) మానేయండి కెమికల్స్, దుమ్ము, పాసివ్ స్మోక్ నుంచి కాపాడుకోండి ఇంటి వాతావరణాన్ని మెరుగుపరచండి, శుభ్రమైన వంట ఇంధనాలు వాడండి మీరు 40 పైబడి, ప్రమాద కారకాలు ఉన్నట్లయితే స్క్రీనింగ్ చేయించుకోండి యునైటెడ్ బై యూనిక్ %-% ఓ బలమైన సందేశం ప్రతి ఒక్కరి పోరాటం భిన్నమైనదే, వారి జీవనశైలి, వారికున్న ప్రమాదాలు, వారి శరీర ప్రతిస్పందన. కానీ మమ్మల్ని కలుపుతోన్నది మనసు, అవగాహన, సమయానికి తీసుకున్న చర్య.

# ఉదయాన్నే గోరు వెచ్చటి నీరు తాగితే ఎన్ని ప్రయోజనాలో తెలుసా?







ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటితో మీ రోజును ప్రారంభించడం వలన అనేక ప్రయోజనాలు ఉంటాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. జీర్ణక్రియ సాఫీగా సాగడం,రక్త ప్రసరణను మెరుగు పరచడం ఇలా అనేక లాభాలు ఉన్నాయంట. కాగా అవి ఏవో ఇప్పుడు చూద్దాం.

మార్నింగ్ లేవగానే ఒక గ్లాస్ గోరువెచ్చటి నీటితో మీరు మీ రోజును ప్రారంభించడం వలన ఇది శరీరంలోని వ్యర్థాలను తొలిగిస్తుందంట. తలనొప్పి, గొంతు సమస్యలు, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉశమనం కలిగేలా చేస్తుంది. అలాగే బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. అందుకే ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటిని తాగాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.

ఉదయం లేచిన వెంటనే ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగడం వలన అది మొత్తం ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందంట. ముఖ్యంగా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడమే కాకుండా మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ, ఉబ్బరం వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియ సక్రమంగా సాగేలా చేస్తుంది. అందుకే జీర్ణసంబంధ సమస్యలు ఉన్న వారు తప్పకుండా ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగాలంట.





ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటితో మీ రోజును ప్రారంభించడం వలన ఇది రక్తప్రసరణను మెరుగుపరుస్తుందంట. అంతే కాకుండా శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. బాడీ టెంపరేచర్‌ను తగ్గిస్తుంది. రాత్రి సమయంలో జీర్ణక్రియ వలన కోల్పోయిన ద్రవాలను నింపడంలో ఇది ఉపయోగపడుతుంది. దీని వలన డీ హైడ్రేషన్ సమస్య రాదు.

చర్మ ఆరోగ్యానికి గోరు వెచ్చటి నీరు చాలా మంచిది. వీటిని ప్రతి రోజూ తాగడం వలన ఇది చర్మాన్ని నిగారింపుగా తయారు చేస్తుంది.మొటిమలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. అలాగే వేడి నీరు శరీరం నుంచి మలినాలను తొలిగించి, చర్మానికి సహజమైన మెరుపును అందిస్తుంది. అదే విధంగా చర్మ సమస్యలు రాకుండా కాపాడుతుందంట.

మనస్సుకు ప్రశాంతత : ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగడం వలన ఇది మనసుకు హాయిని, ప్రశాంతతను ఇస్తుందంట.గోరు వెచ్చటి నీరు తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగడం, రక్త ప్రసరణ మెరుగుపడటం వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉండవు, దీంతో ఇది మనసుకు కాస్త ప్రశాంతతను ఇస్తుంది. అలాగే రోజు గోరు వెచ్చటి నీరు తాగడం వలన చాలా ఉత్సాహంగా ఉంటారంట.

## మొహమాటంతో ఎవరేపని చెప్పినా 'నో' చెప్పలేకపోవతున్నారా?


# జాగ్రత్త.. మీకు పీకల్లోతు కష్టాలు తప్పవంతే..

ఎవరైనా ఏదైనా చేయమని అడిగినప్పుడు మనలో చాలా మందికి ఇష్టంలేకపోయినా మొహమాటంతో 'నో' చెప్పలేక ఇరుక్కుపోతుంటారు. ఇలా అన్నింటికీ 'ఎస్' చెప్పుకుంటూ పోతే పీకల్లోతు కష్టాల్లో దూరిపోవడం ఖాయం. ఇతరులు మన గురించి ఏమనుకుంటారో అని చాలా సందర్భాల్లో భయపడుతుంటాం. మనం ప్రతిదానికీ ఇలా.. కొంత మందికి కాస్త మొహమాటం ఎక్కువగా ఉంటుంది. దీంతో ఎవరైనా సహాయం అడిగినప్పుడు, లేదంటే ఏదైనా చేయమని అడిగినప్పుడు మనలో చాలా మందికి ఇష్టంలేకపోయినా 'నో' చెప్పలేక ఇరుక్కుపోతుంటారు. ఇలా అన్నింటికీ 'ఎస్' చెప్పుకుంటూ పోతే పీకల్లోతు కష్టాల్లో దూరిపోవడం ఖాయం. ఇతరులు మన గురించి ఏమనుకుంటారో అని చాలా సందర్భాల్లో భయపడుతుంటాం. మనం ప్రతిదానికీ ఇలా భయపడిపోయి అన్ని పనులను నెత్తిన వేసుకోవడం వల్ల ఇతరులు దుర్వినియోగం చేసుకునే అవకాశం ఉంది.

అందుకే ప్రతిదానికీ 'ఎస్'అని చెప్పే ఈ అలవాటుకు వెంటనే గుడ్ బై చెప్పాలి. ఒక వేళ ఇలా చెప్పలేకపోతే లేనిపోని సమస్యలను మనకు మనమే కొని తెచ్చుకుంటున్నట్లు అవుతుంది. కాబట్టి వర్క్ ప్రదేశాల్లో అయినా, మన వ్యక్తిగత జీవితాల్లో అయినా 'వద్దు' అని చెప్పాల్సిన సందర్భాల్లో ఖచ్చితంగా చెప్పేయాలి. ముఖ్యంగా కొన్ని సందర్భాల్లో తప్పనిసరిగా 'నో' చెప్పాలి. 'నో' అని చెప్పే అలవాటును పెంపొందించుకోవడం ఎందుకు ఇంత ముఖ్యమో ఇక్కడ తెలుసుకుందాం..

### నో చెప్పడం ఎంత ముఖ్యమో మీకు తెలుసా?

నో చెప్పే అలవాటును పెంపొందించుకోవడం వల్ల మీ ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెరగడమే కాకుండా, ఇతరులు మిమ్మల్ని తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోకుండా నిరోధిస్తుంది. అందుకే "నో" చెప్పడం చాలా ముఖ్యం.




### మీ విలువను పెంచుతుంది

ప్రతిదానికీ 'ఎస్' అని చెప్పడం మంచి అలవాటు కాదు. మీ సౌలభ్యం ప్రకారం కొన్ని సందర్భాల్లో నో చెప్పడం కూడా నేర్చుకోవాలి. ఇది మీ విలువను, ఆత్మగౌరవాన్ని పెంచుతుంది.

### ఒత్తిడిని నివారించవచ్చు

మీరు బిజీగా ఉన్నప్పుడు.. ఎవరైనా వచ్చి నా కోసం ఈ పని చేయగలరా? అని అడిగితే మీరు 'ఎస్' అని చెబితే మీ పని ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి అధికంగా వర్క్ ఉన్నప్పుడు.. ఎవరు అడిగినా సరే 'నో' అని చెప్పండి. ఇది మీ మానసిక ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది.

### ఆత్మవిశ్వాసం

ప్రతిదానికీ ఎస్ లేదా నో అని చెప్పడం కూడా కాదు. కొన్ని సందర్భాల్లో కాదు అని చెప్పడం నేర్చుకోవాలి. ఇలా మీరు మీ స్వంత నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఇది మీ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.

### ఆరోగ్యకరమైన సరిహద్దులు

స్పష్టంగా నో చెప్పడం వల్ల ఇతరులు వారి హద్దులను మీరరు. మీ సరిహద్దులను గౌరవిస్తారు. ఇది మీ కోసం జీవించే అవకాశాన్ని ఇస్తుంది. ముఖ్యంగా, ఇతరులు మిమ్మల్ని వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోకుండా నిరోధిస్తుంది.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర



పుట్టపర్తి **కదిలించే వార్త/ జులై 31:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం : అమడగూరు మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , సత్యసాయి జిల్లా అధ్యక్షులు అంజనప్ప గారు. ఈ సందర్భంగా వారు ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసినఅభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించారు.



## కూటమి ప్రభుత్వం లో గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమం. టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్




సింగనమల **కదిలించే వార్త/ జులై 31:** సింగనమల మండలం బండమీద పల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం అనే కార్యక్రమాన్ని సింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ గారి ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనుల గురించి తెలియజేసి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదో తెలుసుకోవడంతో పాటు రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ తల్లికి వందనం పథకాల అమలు చేయడం మహిళలు చాలా సంతోషంగా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆగస్టులో అన్నదాత సుఖీభవ ఉచిత బస్సు అమలు చేయబోతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్, కాయల జయరాం, వెంకటరాముడు యాదవ్, రామన్న యాదవ్, ఎస్సీ సెల్ డాల్ వీరనారాయణ, పెద్దన్న పాల్గొన్నారు.

## లిక్కర్ స్కామ్ లో బిగ్ బాస్ జగన్ మోహన్ రెడ్డి అరెస్ట్ ఖాయ- పోతుల లక్ష్మీనరసింహులు ఏపీ పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్..

జగన్ కు ముఖం చాటేసిన జనం

నెల్లూరు పర్యటనలు జగన్ పర్యటన అట్టర్ ప్లాప్



అనంతపురం అర్బన్,**కదిలించే వార్త/ జులై 31:** పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పరామర్శకు నెల్లూరు వెళితే జనం ముఖం చాటేసారని ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు గురువారం పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. పోతుల లక్ష్మీ నరసింహులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి అధికారం కోల్పోయి అనవసరంగా ప్రజలకు సంబంధం లేకుండా పర్యటనలకు వెళితే ప్రజలే ముఖం చాటేస్తారని నెల్లూరు ప్రజానీకం తెలియజేయడం అభినందనీయమని అన్నారు నెల్లూరు పర్యటనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తుందని అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి అనడం హాస్యాస్పదమని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి పర్యటనలు,పరామర్శలకు వెళు తూ ఉంటే ఈ రాష్ట్రంలో ఏమి జరుగుతుందో అన్నీ తెలుసుకొని న్యాయస్థానాలు కొన్ని సూచనలు చేయడం జరిగిందని ఆ విషయం తెలుసుకోకుండా ప్రజలను మభ్యపెట్టడం కోసం ప్రెస్ మీట్ లు పెడితే తెలుసుకోలేనంత అమాయకంగా ప్రజలు లేరని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలను అసభ్యకరంగా, అగౌరవంగా మాట్లాడినటువంటి ప్రసన్న కుమార్ రెడ్డి పరామర్శించడం ఇంతకన్నా సిగ్గుచేటు ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డికి లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ప్రజల తీర్పుని శిరసావహించి మంచి పనులు చేయడానికి పూనుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని తయారుచేసి, అమాయక ప్రజల ఆరోగ్యాలను పాడుచేసి, వారి కుటుంబ జీవితాలలో ఆటలాడుకున్నందుకు అతి త్వరలోనే లిక్కర్ స్కామ్ లో బిగ్ బాస్ జగన్ రెడ్డి అరెస్ట్ ఖాయమని ఆయన తెలిపారు.

## జిల్లాలో ఎస్పీ ఆదేశాలతో " సివిల్ రైట్స్ డే " నిర్వహణ

చట్టాలు, పౌర హక్కుల గురించి గ్రామీణుల్లో అవగాహన





అనంతపురం **కదిలించే వార్త/ జులై 31:** అనంతపురం జిల్లాలో ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు " సివిల్ రైట్స్ డే " ( పౌర హక్కుల దినోత్సవం) ను నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సంబంధిత సి.ఐ లు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులతో పాటు రెవెన్యూ, సాంఘిక సంక్షేమ శాఖ మరియు గ్రామ సచివాలయ కార్యదర్శులు సంయుక్తంగా వెళ్లి రాజ్యాంగంలోని చట్టాలు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన చేశారు.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వివాహానికి సహాయం




అనంతపురం, **కదిలించే వార్త/ జులై 31:** సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తారీకు రుక్మి కళ్యాణాన్ని నిర్వహించారు . అనంతరం మొదటి వివాహంగా రాయదుర్గం చెందిన దాసు అనే యువకునికి కొన్ని నెలల కిందట వారి తండ్రి మృతి చెందారు. ప్రస్తుతము వారి తల్లి క్యాన్సర్ మరియు గుండె జబ్బుతో బాధపడుతూ ప్రతిక్షణం చావుకు దగ్గరగా నరకయాతన అనుభవిస్తూ తన కుమారుని వివాహం చేయాలని కోరికను తెలియపరచడంతో ఇప్పటికే%యి% వైద్యం కొరకు ఎంతో ఖర్చు పెట్టి డబ్బు కోసం ఇబ్బంది పడుతున్న వారి కుటుంబానికి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ ఈరోజు ఉదయం తెల్లవారుజామున వివాహానికి హాజరై బంగారు,మాంగల్యం, పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం ఇతర సామాగ్రిని అందజేసి వివాహం జరిగే విధంగా సహకరించారు.

## విడపనకల్లు మండలం హావళిగి జడ్పీ స్కూలు విద్యార్థులకు " యాంటీ డ్రగ్ అవేర్నెస్ " పై అవగాహన




విడపనకల్లు **కదిలించే వార్త/ జులై 31:** విడపనకల్లు మండలం హావళిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు " యాంటీ డ్రగ్ అవేర్నెస్ " పై పాల్తూరు పోలీసులు అవగాహన చేశారు. ఈసందర్భంగా పాల్తూరు ఎస్సై మురారి మాట్లాడారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాదు ప్రాణాపాయం తలెత్తి జీవితాలు నాశనమవుతాయన్నారు. మత్తు పదార్థాల జోలికెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉద్యోగాలే లక్ష్యంగా ఇప్పటి నుండీ సిద్ధం కావాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే దేహాన్ని మనకు తెలియకుండానే అవి పీల్చిపిప్పి చేస్తాయి. అంతేకాదు తనపై నియంత్రణ కోల్పోయి విచక్షణారహితంగా ప్రవర్తించేలా చేస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్ల రాదని ఎస్సై తెలియజేశారు.



## మంత్రి సత్య కుమార్ యాదవ్ పుట్టపర్తికి విచ్చేసిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





పుట్టపర్తి **కదిలించే వార్త/ జులై 31:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం : ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీవీ మాధవ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పుట్టపర్తికి విచ్చేసిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి . ఈ సందర్భంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వందవ జయంతోత్సవాల సందర్భంగా పుట్టపర్తి అభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారు రాష్ట్ర మంత్రి రాజకుమార్ను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ కి ప్రత్యేకంగా విన్నవించారు.

## పసుపుమయంగా మారిన ఆమడగూరు



ఆమడగూరు **కదిలించే వార్త/ జులై 31:** ఆమడగూరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి , పార్టీ జిల్లా అధ్యక్షుడు అంజనప్ప గారు.

నియోజకవర్గ నలుమూలాలనుండి భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710